


వివరాలు లోపలి పేజీల్లో

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 31, డిసెంబర్ 2025 16 పేజీలు




2 లో..

# యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి

## మంత్రి సీతక్క

యుద్ధ ప్రాతిపదికన జాతర అభివృద్ధి పనులు పూర్తి చేయాలి. మంత్రి సీతక్క. మంగళవారం తాడ్వాయి

- వన దేవతల కీర్తి ప్రతిష్ఠలు మరింత పెరిగేలా జాతర అభివృద్ధి పనులు
- షిఫ్టుల వారిగా పనిచేస్తూ పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు
- అధికారుల సమన్వయంతో జాతర విజయవంతం చేయాలని సూచన

ములుగు జిల్లా క్రైమ్, బ్యూరో ప్రభాతవార్త

మేడారం మహా జాతర సమీపిస్తుండడంతో అభివృద్ధి పనులు మరింత వేగవంతంగా యుద్ధ ప్రాతిపదికన చేయాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు.మంత్రి సీతక్క చొరవతో మేడారం చరిత్రలోనే ఎన్నడూ లేనంతగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం జాతర నిర్వహణకు, శాశ్వత అభివృద్ధికి, గద్దెల విస్తరణకు పెద్ద ఎత్తున 251 కోట్ల రూపాయల నిధులు కేటాయించారు.ఇకనుండి జరగబోయే జాతరతో మేడారం వనదేవతల కీర్తి ప్రతిష్ఠలు మరింతగా చరిత్ర పుటల్లోకి ఎక్కనున్నాయి.ఈ క్రమంలో మంత్రి సీతక్క మేడారం అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని నిత్యం సమీక్షలు నిర్వహిస్తున్నారు.



16 లో..

# భవిష్యత్ మీ చేతుల్లోనే..!

- జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలి.. నిబంధనలు పాటించాలి

- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రాణాలు అతి ముఖ్యమైనవని, రోడ్ భద్రత నియమాలను పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు.స్థానిక ఎన్ఎంఆర్ గార్డెన్‌లో మంగళవారం రోడ్ భద్రత, ప్రమాద నివారణల పైన ఆర్‌టీఏ మెంబెర్ అభిగౌడ్ ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ భౌగోళికంగా జిల్లాలో నేషనల్ హైవే, ప్రధాన రహదారులు ఎక్కువ విస్తీర్ణంతో ఉన్నాయని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండ పాటించాలన్నారు.మితిమీరిన వేగంతో ప్రమాదంబారిన పడ్డ వ్యక్తివల్ల వారి కుటుంబ సభ్యులు ఆర్థికంగా, మానసికంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవాలిసి వస్తుందన్నారు.రోడ్ భద్రత నియమాలు



16 లో..

# యూరియా కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

బయ్యారం,డిసెంబర్30,ప్రభాతవార్త:

బయ్యారం మండల వ్యాప్తంగా యాసంగి సీజన్‌లో పంటసాగు చేసే రైతులకు ఎరువులు సక్రమంగా అందేవిధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మంగళవారం బయ్యారం మండలకేంద్రంలోని ఆగ్రో ఫెర్టిలైజర్ సెంటర్, సొసైటి, కొత్తపేటలోని రైతువేధికలో ఎరువులు, యూరియా స్టాక్ వివరాలను సంబందిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఏఏ పంటలు వేశారు

## యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

మండలం కల్వపల్లి నుండి ఊరట్టం వరకు రహదారి పనులను , కల్వర్టు నిర్మాణ పనులను, ఊరట్టం కొండాయి రహదారిని పనులను, కల్వర్టు నిర్మాణాన్ని , ఆలయ ప్రాంగణం ఫ్లోరింగ్ పనులను మంత్రి సీతక్క , జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా లతో కలిసి పరిశీలించారు. జాతర అభివృద్ధి పనులను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలని, అధికారుల సమన్వయంతో జాతరను విజయవంతం చేయాలని మంత్రి సీతక్క అన్నారు. జాతర సమయంలో రెప్పపాటు సమయం కూడా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని, తాడ్వాయి, పసర మేడారం చుట్టుపక్కల 10 గ్రామాల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతరకు వచ్చే భక్తులకు త్రాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని జాతరకు వచ్చే రహదారులకు ఇరువైపులా బోర్ వెల్స్ చేతి పంపులను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. జాతర సమయంలో క్యూలైన్స్ పాత్ర కీలకంగా ఉంటుందని, క్యూలైన్స్, షెడ్స్ నిర్మాణాలలో వేగం పెంచాలని అన్నారు. ములుగు ఘట్టమ్మ వద్ద నూతనంగా నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులు కూడా త్వరితగతిని పూర్తి చేయాలని కొత్తూరు నార్లపూర్ రహదారి పనులు, గోవిందరాజుల పూజారుల కోసం ఊర్నట్ట వద్ద నిర్మిస్తున్న వెయిటింగ్ హాల్ నిర్మాణ పనులు యుద్ధ ప్రతిపాదికన పనులు పూర్తి చేయాలని అన్నారు. హరిత హోటల్లో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహణ. మేడారం జాతర అభివృద్ధి పనులను శాఖల వారీగా కూలంకషంగా పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ షిఫ్ట్ ల వారిగా సిబ్బందిని ఉపయోగిస్తూ యుద్ధ ప్రతిపాదికన పనులను పూర్తి చేయాలని, అధికారులు చిత్తశుద్ధితో మనస్ఫూర్తిగా పనిచేసే జాతరను విజయవంతం చేయాలని సూచించారు. గత జాతర కంటే భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని, భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ముందస్తు మొక్కులు చెల్లించుకోవడానికి వచ్చే భక్తులకు జాతర అనంతరం కూడా వచ్చే భక్తులకు నిరంతరం వైద్య సదుపాయాలు అందించాలని, జాతరకు వచ్చే రహదారుల జంక్షన్ లలో కూడా ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ఆర్టీసీ బస్టాండ్, చిలకలగుట్ట, పార్కింగ్ స్థలాలు, ములుగు గట్టమ్మ వద్ద ఫీడింగ్ రూమ్స్ ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్డీవో వెంకటేష్ , డి.ఎస్.పి రవీందర్ ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## నిబంధనల ప్రకారం సర్వే పనులను జనవరి 15 లోగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ప్రజల దరఖాస్తులను అనవసరంగా తిరస్కరించ వద్దుభూ సర్వే పనులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, డిసెంబర్ 30, ప్రభాతవార్త:**

నిబంధనల ప్రకారం సర్వే పనులను జనవరి 15 వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ భూ సర్వే పనులపై మండలాల వారీగా సమీక్షి ంచి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..!!భూ సేకరణ పూర్తి చేయడంలో సర్వే శాఖ కీలకపాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. ప్రజలు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులు అన్ని సైతం సర్వే సరిగ్గా చేయడం లేదని ఫిర్యాదులు అందుతున్నాయని అన్నారు. మండలాల వారీగా సర్వేయర్ పని తీరుపై సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి రెగ్యులర్ గా రివ్యూ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు అందించిన దరఖాస్తులలో అధికంగా తిరస్కరించడం పట్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల దరఖాస్తులను తిరస్కరించే సమయంలో తప్పనిసరిగా కారణాలు ఉండాలని, లేనిపక్షంలో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. సర్వేకు సంబంధించి మండలాలకు వచ్చిన పెండింగ్ దరఖాస్తులను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. చిన్న, చిన్న కారణాలకు ప్రజలు అందించిన దరఖాస్తులను తిరస్కరించడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. మండలాల్లో పెండింగ్ ఉన్న భూ సర్వే పనులు జనవరి 15 వరకు నిబంధనల వరకు ప్రకారం పూర్తి చేయాలని, ప్రస్తుతం భూ భారతిలో ఉన్న ప్రభుత్వ భూమి ఫీల్డ్ పొజిషన్ డి మార్క్ చేసి ఎంత అందుబాటులో ఉందో వివరాలు కూడా సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలంలో ప్రభుత్వ భూమి అధికంగా ఉన్న 5!! సర్వే నెంబర్లను తీసుకొని డి మార్క్ చేసి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమి పరిధి, విస్తీర్ణం, ఆక్రమణలకు గురైన భూమి, ఎంత ఆక్రమణకు గురైంది వాటి వివరాలతో!! జనవరి లోగా సమగ్ర నివేదిక అందించాలని కలెక్టర్ ఆదేశించారు.!! ఈ సమావేశంలో ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ శ్రీనివాసులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, మండల సర్వేయర్లు, సంబంధి!!తఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్మన్ భాష శిక్షణ, ఉద్యోగం కోసం నర్సులు దరఖాస్తులు చేసుకోవాలి

### జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్

**ఖమ్మం డిసెంబర్ 30, ప్రభాత వార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక, ఉపాధి, శిక్షణ కర్మాగారాల శాఖ క్రింద రిజిస్టర్ అయిన తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) ఆధ్వర్యంలో అర్హత కలిగిన నర్సులకు ఉచితంగా జర్మన్ భాష శిక్షణ అందించి, జర్మనీలో పేరొందిన ఆసుపత్రుల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించుట కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జర్మన్ భాషా శిక్షణ, ఎన్రోల్మెంట్ ప్రోగ్రాం కోసం దరఖాస్తు చేసుకోవాలని, బిఎస్సి లేదా జిఎన్ఎమ్ కోర్సు చేసి ఉండి 22 నుండి 38 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉన్నవారు, కనీసం ఒక సంవత్సరం క్లినికల్ పనిచేసిన అనుభవం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు బి1 స్థాయివరకు భాషా శిక్షణ అందించి, విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత జర్మనీలో స్టాఫ్ నర్స్ గా పనిచేసే అవకాశం ఉంటుందని, నెలకు సుమారు 2.5 లక్షల నుండి 3 లక్షల వరకు ఆకర్షణీయమైన వేతన ప్యాకేజీ ఉంటుందని, ఇతర వివరాలకు, నమోదు కోసం 9440051581నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు శృతి మించొద్దు



### ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**

నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ... డిసెంబర్ 31 రాత్రి జాతీయ రహదారి, ప్రధాన రహదారులపై వేడుకలు నిషేధించబడ్డాయని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. ముఖ్యంగా మద్యం తాగి వాహనాలను నడపవద్దని, మితిమీరిన వేగంతో ద్విచక్ర వాహనాలు నడిపి ప్రమాదాలకు గురై తల్లిదండ్రులను క్షోభకు గురిచేయవద్దన్నారు. మద్యం దుకాణదారులు నిర్ణీత సమయం వరకే విక్రయాలు చేయాలన్నారు. అర్ధరాత్రి గుంపులు గుంపులుగా తిరుగుతూ.. ప్రజలను భయభ్రాంతులకు గురిచేయవద్దన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకునేలా స్నేహపూర్వక వాతావరణంలో శుభాకాంక్షలు తెలుపుకోవాలని విద్యార్థులు, యువతకు సూచించారు. మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ షీ టీమ్స్ ప్రత్యేకంగా పర్యవేక్షణ చేపడతాయని స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ట్రాఫిక్, టాస్క్ ఫోర్స్, షీ టీమ్స్, పెట్రోలింగ్ బృందాలు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తాయని తెలిపారు. డీజేలకు అనుమతి లేదని, బాణసంచా కాల్చడంపై నిషేధం ఉంటుందని తెలిపారు. నూతన సంవత్సర వేడుకల్లో డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీలు చేపడతామని, డ్రగ్స్ సరఫరా చేసే ముఠాలపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. బార్లు, వైన్ షాపులు నిర్దేశిత సమయానికి మూసివేయాలని, మైనర్లకు మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రెస్టారెంట్లు, షాపుల పరిసరాల్లో సీసీటీవీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. అసభ్యకర డాన్స్ కార్యక్రమాలు నిర్వహించరాదని హెచ్చరించారు. డ్రంకెన్ అండ్ డ్రైవింగ్ పరీక్షలు కట్టుదిట్టంగా అమలు చేస్తామని, మైనర్లకు వాహనాలు ఇచ్చే యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్ధరాత్రి యువకులు నిరక్ష ్యంగా అధిక వేగంతో వాహనాలు నడపకుండా, బైక్ రేసులు జరగకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు కొనసాగుతుందన్నారు.

## సిపిఐ వందేళ్ల ముగింపు ఉత్సవాలకు భారీగా తరలి రావాలి

**చుంచుపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:**



సిపిఐ వందేళ్ల ముగింపు ఉత్సవాలకు చుంచుపల్లి మండలం నుండి భారీగా తరలి రావాలని జిల్లా కార్యదర్శి ఎస్. కె .సాబీర్ పాషా పిలుపునిచ్చారు. కొత్తగూడెం పట్టణంలో గల సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో సిపిఐ పార్టీ చుంచుపల్లి మండల విస్తృత జనరల్ బాడీ సమావేశం మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ... కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల చరిత్ర కార్మిక, కర్షక, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల పోరాటాలతో ముడిపడి ఉందని, ఖమ్మంలో జనవరి 18న జరిగే సిపిఐ వందేళ్ల బహిరంగ సభకు చుంచుపల్లి మండలం నుండి భారీగా తరలిరావాలని ఆయన కోరుతూ ,ప్రతి కమ్యూనిస్టు కుటుంబం వందేళ్ళ ఉత్సవాల్లో పాలు పాలుపంచుకోవాలన్నారు. వందేళ్ల ఉత్సవాల ప్రచారంలో భాగంగా ఈ నెల 3 నుంచి 7 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రచార జాతా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాతా ద్వారా సిపిఐ పోరాట చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన వారికి సూచిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ ముందుండి పోరాడుతుందన్నారు. పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి

*నర్మెట, డిసెంబరు 30 ప్రభాతవార్త :*

ముక్కోటి ఏకాదశి పండుగను మంగళవారం నర్మెట మండల ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. తెల్లవారి జామునుండి ఆలయాలకు చేరుకున్న భక్తులు అర్చనలు అభిషేకాలు ప్రత్యేక పూజల నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. మండల కేంద్రంతో పాటు హనుమంతపురం, వెల్దండ, అమ్మాపురం, మచ్చుపాడులోని వెంకటేశ్వరస్వామి, వేణుగోపాల స్వామి, చెన్నకేశవస్వామి, రామాలయాలలో మహిళలు ఉత్సవ విగ్రహాలకు పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ప్రయాగ





నాగభూషణశర్మ, పార్నంది సతీష్ శర్మ, పవన్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించగా అధికసంఖ్యలో భక్తులుపాల్గొని పూజారి క్రతులను పూర్తి చేశారు.

## సకాలంలో నట్టలమందులు వేయించాలి

*నర్మెట, డిసెంబరు 30 ప్రభాతవార్త :*

జీవాలకు సకాలంలో నట్టల మందులు వేయించి నట్టల నివారణకు సహకరించాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ కొర్ర జితేందర్ అన్నారు.



హనుమంతాపురంలో మంగళవారం ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరం సర్పంచ్ పండుగజ్యోతి ప్రారంభించగా ఉపసర్పంచి మూల కిరణ్ గౌడ్ జీవాలకు నట్టలమందు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జితేందర్ మాట్లాడుతూ నట్టలతో జీవాలలో ఉత్పాదకశక్తి తగ్గుతుందని, అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని తెలిపారు. గొర్రెలు, మేకల పంపకం దారులు జీవాలకు సకాలంలో మందులు వేయించి ఉత్పాదకతను పెంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జేవో కే.సుభద్ర, విఏ శివ, నాగరాజు, గొర్రెల మేకల పెంపకం దారులు పాల్గొన్నారు.

## ఫోక్సో కేసులో నిందితునికి నాలుగేళ్ల శిక్ష

*మహబూబాబాద్ క్రైమ్,డిసెంబర్30,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ జిల్లాలో ఫోక్సో కేసులో నిందితునికి జిల్లా కోర్టు నాలుగేళ్ల కఠిన కారాగార శిక్ష విదిస్తూ తీర్పు వెలువడింది. జిల్లాలోని నర్సింహులపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైం నెంబర్ 86/2021, ఎస్సి ఫోక్సో నం.124/2022 కేసులో కొమ్ములవంచ గ్రామానికి చెందిన కందనరి కోటేష్ అని నిందితునికి కోర్టు దోషిగా నిర్ధారించింది. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.డి అబ్దుల్ రఫి పోక్సో చట్టం కింద విచారణ జరిపి నాలుగు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.30వేల జరిమానా విదించారు. జరిమినా చెల్లించని యెడల అధనపు జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా బాధిత బాలికకు రూ. ఒక లక్ష పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది. ఇట్టి కేసును సమర్ధంగా దర్యాప్తు చేసి నేరస్థుడినికి శిక్షపడేలా కృషిచేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని అభినందించారు. ఈ తీర్పుతో పోలీస్ వ్యవస్థపై, న్యాయవ్యవస్థపై ప్రజల్లో మరింత విశ్వసం, నమ్మకం పెరిగిందన్నారు.

## బొమ్మగన్‌తో బెదిరించి డబ్బువసూలు చేసిన నిందితుడి అరెస్ట్

*జనగామ టౌన్, డిసెంబరు 30 ప్రభాతవార్త :*

బొమ్మ తుపాకీని ఉపయోగించి బెదిరించి డబ్బులు వసూలు చేసిన నిందితుడిని మంగళవారం జనగామ పోలీసులు అరెస్ట్ చేశారు. సంఘటనకు





సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఈనెల 28న మధ్యాహ్నం బాధితుడు మల్లిగారి సతీష్ జనగామలోని ప్రభుత్వ ఆస్పత్రి ముందు ఉన్న సింధూ లిక్కర్ మార్ట్‌లో తన స్నేహితులతో కలిసి మద్యం సేవిస్తుండగా రఘునాథపల్లి మండలం గబ్బెట గ్రామానికి చెందిన నిందితుడు ఇంజ ప్రశాంత్ అలియాస్ ప్రసాద్(26) తన వద్దనున్న బొమ్మగన్ ఉపయోగించి బాధితుడు అయిన మల్లిగారి సతీష్ తలపై బొమ్మగన్‌పెట్టి రూ.5వేలు ఇవ్వాలని లేకుంటే చంపుతానని బెదిరించాడన్నారు. ఈసందర్భంగా బాధితుడు సతీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జనగామ పోలీసులు కేసునమోదు చేసుకుని మంగళవారం నిందితుడు ఇంజ ప్రశాంత్ అలియాస్ ప్రసాద్‌ను జనగామ చౌరస్తా వద్ద ఎస్ఐ భరత్ అరెస్ట్‌చేసి అతడి వద్దనుంచి బొమ్మతుపాకీ స్వాదీనం చేసుకుని నిందితుడిని రిమాండ్ చేసినట్లు తెలిపారు. కాగా, నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ భరత్, కానిస్టేబుళ్లు కృష్ణ, సాగర్, చరణ్‌లను ఏసీపీ, జనగామ డీసీపీ అభినందించారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు...

### నలుగురు డీజే యజమానుల బైండోవర్...

*మహాదేవపూర్,డిసెంబర్ 30 ప్రభాతవా*

నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మహాదేవపూర్ పోలీసులు పటిష్టమైన చర్యలు చేపట్టారు. డిసెంబర్ 31 రాత్రి వేడుకల పేరుతో నిబంధనలు అతిక్రమించి అతి భారీ శబ్దాలతో డీజేలు ఏర్పాటు చేసి ప్రజలకు,రోగులకు,వృద్ధులకు ఇబ్బంది కలిగిస్తే కఠినమైన చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని మహాదేవపూర్ పోలీసులు హెచ్చరించారు .ముందస్తు చర్యల్లో భాగంగా నలుగురు డీజే యజమానుల బైండోవర్ చేశారు,న్యూ ఇయర్ వేడుకల కోసం పోలీసుల నుండి ముందస్తు అనుమతి తప్పనిసరని రాత్రి వేళల్లో డీజేలకు మరియు భారీ శబ్దాలకు అనుమతి లేదని పోలీసులు తెలిపారు మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని అర్ధరాత్రి వేళల్లో రోడ్లపై కేకులు కట్ చేస్తూ,కేకలు వేస్తూ ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే అదుపులోకి తీసుకుంటామనిప్రజలందరూ నూతన సంవత్సర వేడుకలను శాంతియుత వాతావరణంలో, కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని,చట్టాన్ని అతిక్రమించి ఇబ్బందుల్లో పడవద్దని మహాదేవపూర్ పోలీసులు ప్రజలను కోరారు.

## నేరాలు-దారుణాలు

## మందు సేవించి యువకుడు మృతి

*నెల్లికుదురు,డిసెంబర్ 30, ప్రభాతవార్త*



మండలంలోని మేచరాజుపల్లి శివారు కొత్త తండాలో గడ్డి మందు తాగి అప్పుడు మృతి చెందినట్లు చిర్ర రమేష్ బాబు తెలిపారు. సోమవారం విలేకరులతో ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... కొత్త తండాకు చెందిన రామావత్ రాకేష్ (19) ఈనెల 28న తన తండ్రి సంతోష్ ను మృతుడు రాకేష్ తన అవసరాల నిమిత్తం రూ.1 లక్ష ఇవ్వమని అడగడంతో, తండ్రి రేపు ఇస్తానని అన్నందుకు గాను క్షణికావేశానికి లోనై ఉన్న గడ్డి మందు తాగగా, వెంటనే 108 వాహనంలో వరంగల్ కు తరలించి చికిత్స పొందుతున్న క్రమంలో 29వ తేదీ రాత్రి మృతి చెందినట్లు తన కుమారుని మరణంపై ఎవరి మీద అనుమానం లేదని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మినీ మేడారం లింగంపల్లి జాతరను సందర్శించిన డీసీపీ

*చిల్పూర్, డిసెంబరు 30 ప్రభాతవార్త :*

చిల్పూర్ మండలం లింగంపల్లి గ్రామంలో జరిగేటువంటి సమ్మక్క సారక్కల మినీ మేడారం జాతర జరిగే స్థలాన్ని డీసీపీ రాజామహేంద్ర



నాయక్ సందర్శించారు. ప్రజలకు తాగునిటీ సౌకర్యం, వైద్యం అందుబాటులో ఉండే విధంగా చూడాలని పేర్కొన్నారు. అనంతరం ముక్కోటి ఏకాదశి సందర్భంగా మండలకేంద్రంలో అత్యంత ప్రసిద్ధి గాంచిన పుణ్యంక్షేత్రం అయినా శ్రీ బుగులు వెంకటేశ్వరా స్వామి ఆలయన్ని ఏకాదశి సందర్భంగా దైవ దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సిరిపురం నవీన్ కుమార్, సీఐ ఏడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటాను..

*బచ్చన్నపేట, డిసెంబరు 30 ప్రభాతవార్త :*

కార్యకర్తల కుటుంబాలు కష్టాల్లో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుందని, అండగా ఉంటుందని నక్కవానిగూడెం గ్రామశాఖ అధ్యక్షుడు కాన్రాజ్ రవీందర్ అన్నారు. నక్కవాని గూడెం కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీ మెంబర్ తుర్కపల్లి శ్రీను నానమ్మ శివమ్మ మృతి చెందడంతో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వెళ్లి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆర్థిక సహాయం అందించారు. ఈసందర్భంగా ఫోన్‌ద్వారా రాష్ట్ర యువనాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్యకర్తలను కష్టాలలో కాంగ్రెస్ పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని, జనగామ ఇన్‌చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి నాయకత్వంలో నాయకులకు అందుబాటులో ఉంటామని, వారికి మనో ధైర్యాన్ని నింపారు. కార్యక్రమంలో ఓబిసి సెల్ జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్, అమృతరెడ్డి, కొండయ్య, బొట్టు గణపతి తదితరులు పాల్గొన్నారు.



## ముదిరాజ్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో సన్మానం

*బచ్చన్నపేట, డిసెంబరు 30 ప్రభాతవార్త :*

ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండలంలోని విఎస్ఆర్ నగర్ గ్రామానికి చెందిన ముదిరాజ్ సర్పంచ్, వార్డ్ మెంబర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో వైభవంగా నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రి వాకాటి శ్రీహరి ముదిరాజు, ఎంపీ ఈటల రాజేందర్ ముదిరాజ్, శాసన మండలి డిప్యూటీ చైర్మెన్ బండప్రకాష్ ముదిరాజ్, ముదిరాజు మహాసభ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశర్ ముదిరాజ్, ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ హాజరై సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ముఖ్యంగా ముదిరాజ్ సంఘానికి చెందిన ప్రజాప్రతినిధులు ప్రజాసేవలో ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా సామాజిక, ఆర్థిక అభివృద్ధికి మరింత తోడ్పాటు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన ముదిరాజ్ సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి

మహాదేవపూర్, డిసెంబర్ 30, ప్రభాతవార్త



మండలంలోని కాళేశ్వరం గ్రామపంచాయతీ కార్యాలయంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి పాల్గొని మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, సాయి బండి శ్రీనివాస్, మహిళలు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కేజీబీవీలో విద్యార్థులకు గుడ్ టచ్ పై అవగాహన

కాటారం, డిసెంబర్ 30, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల గురుకుల విద్యాలయం నందు భరోసా మరియు షీ టీం వారు విద్యార్థులలో గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాలమేరకు భరోసా, షీ టీంల ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయం నందు షీ టీం ఎస్సై ఫజల్ ఖాన్ మాట్లాడుతూ..గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి వివరిస్తూ, అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్ కాల్స్ వస్తే లిఫ్ట్ చేయవద్దని, ముఖ్యంగా విద్యార్థినులు సోషల్ మీడియాతో జాగ్రత్త గా ఉండాలని తెలిపారు. విద్యార్థినిలు చెడు అలవాట్లకు బానిసలు కావద్దని మరియు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. మహిళల, విద్యార్థినుల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని అన్నారు. ఎవరైనా మహిళలపై అనుచితంగా అసభ్యంగా ప్రవర్తించినట్లయితే ధైర్యంగా షీ టీంకి సమాచారం అందించాలని సూచించారు. షీ టీం యొక్క మొబైల్ నెంబర్ 8712658162కు ఫిర్యాదు చేయవచ్చునని ఫిర్యాదు వివరాలు గోప్యంగా ఉంచబడతాయని నేరస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సూచించారు. పిల్లలను చదివించడానికి తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని విద్యార్థినిల గుర్తించి చదువుపై శ్రద్ధ పెట్టాలని తెలిపారు. మీ స్కూల్, హాస్టల్ పరిసరాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు. భద్రతా పరమైన ఎలాంటి సమస్యలు ఉన్న మమ్మల్ని సంప్రదించాలని, అదేవిధంగాఏదైనా సమస్య వచ్చినప్పుడు డయల్ 100 సేవలను వినియోగించుకొని సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని ఆపరిచిత వ్యక్తుల వద్ద నుండి వీడియో కాల్స్ వస్తే లిఫ్ట్ చేయవద్దన్నారు. సైబర్ నేరాలు జరిగితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై ఫజల్ ఖాన్, సిబ్బంది భరోసా టీం పాల్గొన్నారు.



# దేవాలయాలకు పునాదులు అర్చకులు ఉద్యోగులు

**అర్చకుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేయాలి**

**2న జరిగే వరంగల్ సభను విజయవంతం చేయాలి**

**తెలంగాణ రాష్ట్ర జేపీసీ ఛైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ, కన్వీనర్ డివిఆర్ శర్మ**

మహాదేవపూర్, డిసెంబర్ 30, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం శ్రీ కాళేశ్వరముక్తీశ్వర స్వామి ఆలయంలోని వంద పడకల వసతి గృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర అర్చక జేపీసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ, కన్వీనర్ డివిఆర్ శర్మలు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో అర్చకులు ధూప అర్చకుల, ఉద్యోగుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే చందంగా ఉందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అర్చకుల సమస్యలు 40 శాతం వరకు పరిష్కారమయ్యాయని, ఆ తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలను దేవాదాయ శాఖ మంత్రిని పలుమార్లు కలిసి అర్చకుల ఆలయ సిబ్బందుల సమస్యలు పరిష్కరించాలని కోరిన ఫలితం శూన్యంగానే మిగిలిపోయిందని అన్నారు. విరమణ పొందిన అర్చకులకు గతంలో అర్చక వెల్ఫేర్ ఫండ్ ద్వారా రెండు లక్షలు ఇచ్చేవారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక ఎనిమిది లక్షల రూపాయలు చేయడం సంతోషకర విషయం అని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆలయాల్లో విధులు నిర్వహిస్తున్న అర్చకులు, ఆలయ సిబ్బంది, సుమారు పదివేల మందికి పిఆర్ సి ద్వారా దేవాలయాల్లో ఇచ్చే వేతనాలు ప్రతి అర్చక, అదేవిధంగా ఆలయ ఉద్యోగులకు సమాన వేతనాలు అందించాలని అర్చకుల పక్షాన డిమాండ్ చేస్తున్నామని వారు తెలిపారు. జనవరి 2న వరంగల్ లో నిర్వహించే సభను విజయవంతం చేయాలని వారు కోరారు. ఆలయాల్లో ఆదాయం పెరుగుతున్న ఆలయాలు అభివృద్ధి చెందడం లేదని అదే విధంగా నూతనంగా అర్చక నియామకాలు జరగడంలేదని వారు అన్నారు. కన్వీనర్ డివిఆర్ శర్మ మాట్లాడుతూ.. దేవాలయ వ్యవస్థకు పునాదులు అర్చకులు, ఉద్యోగులని అలాంటి వారికి దేవాదాయ శాఖ చేస్తున్నది శూన్యమని, ఆలయాల్లో స్వీపర్ నుండి మొదలుకొని ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వహిస్తేనే ఆలయానికి ఆదాయం సమకూరుతుందని, దేవాదాయ శాఖలో కొంతమందికే 12 శాతం ట్రెజరీ వేతనాలు పొందుతు విలాసవంతమైన జీవితం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు కూడా కొన్ని దేవాలయాల్లో 2000, 3000 వేతనాలు తీసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని 577 జీవో ప్రకారంగా వేతనాలు అందించాలని ప్రభుత్వానికి మొరపెట్టుకున్న సాకులు చెబుతూ కాలం గడుపుతున్నారని అన్నారు. స్వీపర్ స్థాయి నుండి ప్రధాన అర్చకుని వరకు నెలకు ఒకరు విరమణ పొందుతున్న నూతన నియమకల్లో జాప్యం జరగడంలో ఆంతర్యమేమిటో అంతుచిక్కడం లేదని, దశాబ్ద కాలంగా నియామకాలు చేపట్టాల్సి ఉన్న నియామకాలు జరగడంలేదని అన్నారు. జనవరి 2న వరంగల్ లో జరిగే సభను అర్చకులు, ఆలయ ఉద్యోగులు సిబ్బంది విజయవంతం చేయాలని వారు కోరారు. శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం ఉప ప్రధాన అర్చకులు పనకంటి పనింద్ర శర్మ, ముఖ్య అర్చకులు గట్టు రాము శర్మ, సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, అర్చకులు శరత్ చంద్రశర్మ, పవన్ శర్మ, శ్రావణ్ శర్మ, విజయ్ శర్మ, రాజు శర్మ, ఆలయ ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి చూసి ఓర్వలేకనే

# బిఆర్ఎస్ నాయకులకు మతిభ్రమించింది

**యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు, ధన్వాడ సర్పంచ్ చీటూరి మహేష్ గౌడ్**

కాటారం, డిసెంబర్ 30, ప్రభాతవార్త



అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ దొంగలు జీర్ణించుకోలేకపోతున్నారని కాటారం మండల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు, ధన్వాడ సర్పంచ్ చీటూరి మహేష్ గౌడ్ తో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. సోమవారం కొంతమంది బిఆర్ఎస్ నాయకులు పెట్టిన పోస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. మూడు పార్టీలు మారినోడు, తెలంగాణ ఉద్యమంలో పాల్గొననీ వారి బానిసలు, బిఆర్ఎస్ దొంగలు మంథని అభివృద్ధి ప్రదాత శ్రీపాద రావు గురించి, తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గురించి, వారి సోదరులు శ్రీను బాబు గారి మతిభ్రమించి చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక మాట్లాడుతున్నారన్నారు. మంథని ప్రాంత అజాతశత్రువు స్వర్గీయ శ్రీపాద రావు చేసిన అభివృద్ధి నుండి మొదలుపెడితే శ్రీధర్ బాబు వరకు అభివృద్ధి జరిగిందన్నారు. మారుమూల పల్లెలకు రవాణా సౌకర్యం మెరుగుపరిచారని, ఆ రోడ్లపై కారులో విలాసవంతంగా వెళ్లి వస్తున్నారంటే అది శ్రీధర్ బాబు చేసిన అభివృద్ధి కాదా అని అన్నారు. యువ నాయకుడు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు 24 గంటలు ఏ పదవి లేకుండా మంథని ప్రజల శ్రేయస్సు కోసం పని చేస్తున్నారన్నారు. కుటుంబ పాలన చేసే మీరు, పదవి లేకుండా ఒక్క రోజు కూడా ఉండే పరిస్థితి లేని మీరు మా నాయకుల గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఒడేడు బ్రిడ్జి ఎవరి పాలనలో కట్టబడిందని, ఎంత అవినీతి తీసుకుంటే మానేరులో కట్టబడిన చెక్ డ్యాములు నాణ్యత లోపంతో కూలిపోయాయని, దీనికి కారణం ఎవరు రైతులు గమనిస్తున్నారన్నారు. గులాబీ దొంగల అవినీతితో మంథని అభివృద్ధి 10 సంవత్సరాలలో నిర్వీర్యం అయిపోయిందన్నారు. పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా మీ నాయకుడు చేసే సేవా కార్యక్రమాలకి సంబంధించి వచ్చే డబ్బు ఎక్కడి నుండి వస్తుంది అనేది శ్వేతా పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మంథని నియోజకవర్గంలో మీరు చేసిన రౌడీయిజం, గుండాయిజం, నడి రోడ్డుపై హత్యలు నియోజకవర్గ ప్రజలు ఇంకా మర్చిపోలేదని గుర్తు చేశారు. 10 సంవత్సరాల గులాబీ దొంగల పాలనలో ఎంతమందికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు, దళిత బంధు ఎంతమందికి ఇచ్చారో శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. చేసిన అభివృద్ధి పది సంవత్సరాల్లో ఏం లేదని, దాన్ని కప్పిపుచ్చుకోవడానికి మా నాయకులపై చిల్లర విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. మంథని జేఎన్టీయూ కాలేజీలో ఎంతమంది దళిత బహుజన బిడ్డలకు ఉద్యోగాలు ఇప్పించారని, ,అందులో పనిచేస్తున్న ఎంతమందిని ఉద్యోగాల నుండి తీసేశారని, దాని మీద కూడా శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. మంథని జేఎన్టీయూలో విధులకు హాజరు కాకపోయినా కూడా ఎంతమంది ఉద్యోగులకు డబ్బులు ఇప్పించి అవినీతికి పాల్పడ్డారని, ఇది అందరికీ తెలుసునని అన్నారు. దళిత, బహుజన బిడ్డల జీవితాలతో ఆడుకుంటున్న మీరు బహుజనుల గురించి, దళితుల గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఇకనైనా మీ బుద్ధి మార్చు కోవాలని యూత్ కాంగ్రెస్ తరఫున హెచ్చరిస్తున్నట్లు ప్రకటించారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు, ధన్వాడ సర్పంచ్ చీటూరి మహేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ డివిజన్ నాయకులు సుందిళ్ల ప్రభుదాస్, కొండ్ర శివకృష్ణ, బొడ్డు రాజశేఖర్, బీరెల్లి మహేష్, నిమ్మల సుధాకర్, గుంటి చందు, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ రహీం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మత్తు మాదకద్రవ్యాలకు లోనుకావొద్దు

**-ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఎస్ఐ శార్వాణి**

నర్సంపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త

విద్యార్థులు మత్తు పానీయాలకు మాదకద్రవ్యాలకు లోను కావద్దని గంజాయి డ్రగ్స్ కు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. మంగళవారం భద్రకాళి ఒకేషనల్ జూనియర్ కాలేజీలో ఏఐఎఫ్‌డిఎస్ (అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య) జిల్లా అధ్యక్షుడు జన్ను రమేష్ అధ్యక్షతన డ్రగ్స్ మత్తు మాదకద్రవ్యాల పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఎస్సై శార్వాణి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ సరదాల కోసం ఎంజాయ్ చేయాలన్న ఆలోచనతో మత్తును తీసుకొని నైతిక విలువలను మర్చిపోయి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని అన్నారు. అదేవిధంగా మత్తు పదార్థాలు ఆరోగ్యాన్ని పాడు చేస్తున్నాయన్నారు.




మాదగద్రవ్యాలకు ప్రధానంగా యువత పన్నెండు సంవత్సరాల నుండి అరవై సంవత్సరాలు వయస్సు పై పడిన వారు మాత్రమే డ్రగ్స్ గంజాయిని ఎక్కువగా తీసుకుంటున్నారన్నారు. కొత్తదనం కోసం ఊత్రుతలూగే టీనేజర్లు ప్రయోగాల కోసం ఉత్సాహపడే యువత మాదక ద్రవ్యాలను తీసుకుంటున్నారని అన్నారు. ఈ విధంగా ఎక్కువ మంది యువత ఇరవై సంవత్సరాలలోపు ఉన్నవారే మత్తు రుచి చూసిన వారే ఉన్నారని అన్నారు ద్రవం, పొగ, సూది ద్వారా ఎక్కువగా ఈ డ్రగ్స్ వాడకాన్ని వాడుతున్నారని అన్నారు. దీనివలన తమ జీవితాలను అంధకారంలోకి చేరుకుంటున్నారని అన్నారు. అదేవిధంగా మొబైల్, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు ఆదేశించారు అదేవిధంగా సినిమాల ప్రభావం కూడా యువతపై ఎక్కువగా ఉందని ఒకప్పుడు ధనిక, ఉన్నత వర్గాల యువకులకు చెందిన వారు మాత్రమే డ్రగ్స్ తీసుకునే వారిని ప్రస్తుతం పేద మధ్యతరగతి వర్గాల వారికి కూడా ఎక్కువగా తీసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో యుపిఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న యూపీఎన్ఎం జిల్లా కార్యదర్శి కొత్తకొండ రాజమోళి కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్ ఏఐఎఫ్‌డిఎస్ జిల్లా కార్యదర్శి చుక్క ప్రశాంత్, ఏఐఎఫ్‌డిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## రెడీమిక్స్పై వివరాలు సేకరించిన అధికారులు

నల్లబెల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త

గత నాలుగు రోజుల క్రితం జనావాసాల మధ్య ఉన్న రెడీమిక్స్ సిమెంట్ కర్మాగారాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేసిన ధర్నాతో పాటు డిసెంబర్ 29వ తేదీ జిల్లా కలెక్టర్కు ఆ పార్టీ గ్రామ అధ్యక్షుడు బత్తిని మహేష్ ఫిర్యాదుతో సంబంధిత శాఖ అధికారులు మంగళవారం రెడీమిక్స్ సిమెంట్ కర్మాగారం సమీపంలో ఉన్న జనావాసాలతో పాటు ఫిర్యాదుదారుల వివరాలను సేకరించినట్లు ఐ బిడిఈ రవీందర్, ఏ ఈ పవిత్ర పేర్కొన్నారు. అనంతరం రెడీమిక్స్ కి సంబంధించిన సిబ్బందిని వివరాలను అడిగి తెలుసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను త్వరలో ఉన్నతాధికారులకు వివరించి అనంతరం విచారణ చేపడతామని వారు పేర్కొన్నారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

నర్సంపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త



పట్టణము లోని శ్రీ భూనీలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో ఉదయాత్పూర్వం శ్రీ స్వామి వారికి 108 కళాశాలు దంపతుల మధ్య పంచామృత అభిషేకం, నూతన వస్త్ర అలంకరణ, ఫల పుష్పాది తులసీమాలలతో ఆలయ అర్చక పురోహితులు సంపన్నుడుంబై రామానూజాచార్యులు, శ్రీకారాచార్యులు అలంకరణ, దూప దీప హారతి ఇచ్చారు. ఆలయ కమిటీ చైర్మన్ ఎర్ర జగన్మోహన్ రెడ్డి, వెంశెట్టి శ్రీనివాస్, దుబ్బ రమేష్ చింతల నిరంజన్ సింగిరి కొండా రవీందర్ గుప్తా, రామగోని.సుధాకర్ భక్తులు, మహిళలు వికాస తరంగిణి సభ్యులు మంగళహారతులతో స్వామి వారిని కనులరా చూసి ఉత్తర ద్వారము గుండా వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు.అనంతరం భక్తులు భజనలు, కోలాటాలతో ఉత్సవ మూర్థులను గరుడ వాహన పల్లకి సేవ ఆలయ ప్రాగనం నుండి సుభాష్ బొమ్మ, ప్రధాన రహదారి, పోస్తాపిస్ నుండి ఉరెరిగింపులో భక్తులు భుజాలపై మొసుకొని గరుడ వాహనం క్రింద నుండి వచ్చారు. చివరగా రామానూజా చార్య, శ్రీకరాచార్య భక్తులకు గోత్ర నామాలతో అర్చనలు చేసి మహా ఆశీర్వాదాలు అందించారు. ఇట్టి ఆధ్యాత్మిక వేడుకలకు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, మహిళలు తిరుప్పావై ప్రవచనాలు అనుసంధానం చేశారు, ఆలయ కమిటీ చైర్మన్ ఎర్ర జగన్మోహన్ రెడ్డి ప్రజలకు భక్తులకు కమిటీ తరపున వైకుంఠ ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు తెలిపి ఆలయ పునరుద్ధరణ లో అందరి ఆర్థిక బాధ్యత తో పనులు సాగుతున్నాయని చెప్పి ఇంకా అభివృద్ధి కి ప్రజల సహకారం అవసరం ఉందని చెప్పారు, ఇట్టి కార్యక్రమం లో వికాస తరంగిణి కార్యకర్తలు సభ్యులు మహిలు సత్సంగ్ నిర్వహిస్తున్న శ్రీ విష్ణు పారాయణం చేస్తున్నారని కార్యదర్శి రంగనాథ స్వామి తెలిపారు.

## జాతీయ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలకు నర్సంపేట క్రీడాకారులు

నర్సంపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త

జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు నర్సంపేట ప్రాంత క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచినట్లు అధ్యక్షులు, సెక్రెటరీ, మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ తెలిపారు. ప్రతిభ కనబర్చిన వారిలో ఏం లింగారెడ్డి 40 సంవత్సరాల విభాగంలో 10 కేఎం పరుగులో ప్రథమ ( గోల్డ్ మెడల్). 2. పి సమ్మక్క 45 సంవత్సరాల విభాగంలో షాట్ పుట్ ద్వితీయ ( సిల్వర్ మెడల్) 3. డిస్కస్ త్రో ద్వితీయ( సిల్వర్ మెడల్ ) 4 . జై శ్రీశైలం 45 సంవత్సరాల విభాగంలో ఐదు కిలోమీటర్ల పరుగు లో ద్వితీయ( సిల్వర్ మెడల్ ) 5. జి నిమాని రాజు 50 సంవత్సరాలు విభాగంలో 5కేఎం వాకింగ్ లో ద్వితీయ( సిల్వర్ మెడల్) సాధించారు, కొంతమంది క్రీడాకారులు మూడో స్థానంలో నిలిచి పథకంలు సాధించారు. ఇట్టి క్రీడాకారులు 2027 ఫిబ్రవరి నెలలో రాజస్థాన్ అజ్మీర్‌లో జరుగు జాతీయ స్థాయి మాస్టర్ క్రీడా పోటీలకు హాజరవుతారని మాస్టర్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు జి నర్సయ్య రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ నర్సంపేట, కొత్త కుమారస్వామి వరంగల్ తెలియజేస్తూ వీరికి అభినందనలు తెలిపారు.



## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**-సీతారామాలయంలో ఉత్తర ద్వారా ఏర్పాటు**

**-వేకువ జాము నుండి పోటెత్తిన భక్తజనం**

నల్లబెల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. ధనుర్మాసం (పుష్యమాసం) ఏకాదశి వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో స్థానిక దేవాలయ అర్చకులు కొండా కృష్ణ స్వామి ఉత్తర ద్వారాన్ని ఏర్పాటు చేశారు. మంగళవారం ముక్కోటి ఏకాదశిని వైకుంఠ ఏకాదశి పర్వదినంగా భక్తులు స్థానిక శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలోని ఉత్తర ద్వారం ద్వారా సీతారామచంద్ర లక్ష్మణ సహిత ఆంజనేయ స్వామి లను దర్శించుకున్నారు. వేకువ జాము నుండి మండల కేంద్రం తో పాటు పరిసర గ్రామాల భక్తులు పోటెత్తడంతో దేవాలయం కిటకిటలాడింది. అనంతరం దేవాలయ అర్చకులు కొండా కృష్ణస్వామి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు ఉత్తర ద్వారం ద్వారా దేవతామూర్తుల దర్శనాన్ని కల్పించారు. ప్రత్యేక పూజలతో పాటు దాతల సహకారంతో ప్రసాద వితరణ చేపట్టారు. గోవిందనామ హరినామ మస్మరణతో దేవాలయ ప్రాంగణం మారు మ్రోగింది. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ ప్రచారక సభ్యులు స్థానిక భక్తులతో పాటు పరిసర గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పంట కాలువ మరమ్మత్తు పనులు ప్రారంభం

చెన్నారావుపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త



చెన్నారావుపేట గ్రామంలో పంట కాలువ మరమ్మత్తు పనులు మంగళవారం ప్రారంభమయ్యాయి. కోపాకుల చెరువు కింద సాగు కాలువలు, చెత్తాచెదారం పిచ్చి మొక్కలతో పేరుకుపోయి అద్వానంగా మారాయి. కాగా జాతీయ ఉపాధి హామీ కింద చేపట్టిన పనులను గ్రామ సర్పంచ్ కంది శ్వేతా కృష్ణ చైతన్య మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆయకట్టు రైతుల ప్రయోజనాల కోసం తాము కృషి చేస్తామన్నారు. ఇవే కాకుండా పంటలను కాపాడుకునేందుకు ఇతర పనులు కూడా చేపడతామన్నారు. ఇలాంటి వాటిని రైతులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దొంతి శ్రీనివాస్, వార్డు సభ్యులు లక్కరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ వడ్లకొండ కవిత తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నగారా !!

**ఓటర్ల జాబితా షెడ్యూల్ విడుదల చేసిన స్టేట్ ఎలక్షన్ కమిషన్**

భూపాలపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియకు అడుగులు పడ్డాయి. రాష్ట్రంలోని 117 మున్సిపాలిటీలు, 6 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి ఓటర్ల జాబితా తయారీ మరియు ప్రచురణ కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది..!!

**వార్డుల వారీగా ఓటర్ల విభజన :** అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ల జాబితా (01.10.2025 నాటి డేటా) ఆధారంగా మున్సిపల్ వార్డుల వారీగా ఫోటోలతో కూడిన ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ఎన్నికల సంఘం అధికారులను ఆదేశించింది.!!

**ఓటర్ల జాబితా తయారీ షెడ్యూల్ :** ఈసీఐ పోలింగ్ స్టేషన్ల డేటాను మున్సిపాలిటీల వారీగా క్రమబద్ధీకరించడం 30.12.2025, వార్డుల వారీగా పోలింగ్ స్టేషన్ల డేటా విభజన 31.12.2025, మున్సిపల్ వార్డుల వారీగా ఓటర్ల జాబితా రూపకల్పన 31.12.2025 , డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా ప్రచురణ (అభ్యంతరాల స్వీకరణ) 01.01.2026, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం 05.01.2026 06.01.2026, తుది ఓటర్ల జాబితా ప్రచురణ 10.01.2026, జనవరి 1న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురిస్తారు. ఈ జాబితాపై అభ్యంతరాలు లేదా సవరణలు ఉంటే నోటీసు బోర్డుల ద్వారా తెలియజేయవచ్చు. అన్ని సవరణల తర్వాత జనవరి 10, 2026న తుది జాబితాను విడుదల చేస్తారు. ఈ జాబితా ఆధారంగానే త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఉంటుంది. ఇది ఇలా ఉండగా భూపాలపల్లి మున్సిపాలిటీలో 30 వార్డులు ఉండగా 57,138 మంది ఓటర్లు ఉన్నారు అందులో 4464 మంది ఎస్టీ 11,966 మంది ఎస్సీ ఓటర్లు ఉన్నారు.

# గురుకుల విద్యార్థులతో వెట్టి చాకిరి..

**బోరు నీరే త్రాగునీరు.**
**పర్యవేక్షణ లోపంతో సమస్యల కూపం.**
**విద్యార్థుల తల్లిదండ్రులలో ఆగ్రహం.**
**సంబంధిత అధికారుల స్పందన ఎప్పుడు...?**





**మల్లంపల్లి, ప్రభాతవార్త:** ములుగు జిల్లా మల్లంపల్లి లోని ఏటూరునాగారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జరుగుతున్న అవకతవకలు, నిర్లక్ష్య చర్యలు, విద్యార్థులతో వెట్టి చాకిరి చేయించడం తల్లిదండ్రులలో ఆగ్రహాన్ని రగిలిస్తున్నాయి. భవిష్యత్ భారత పౌరులను తీర్చిదిద్దాల్సిన విద్యాసంస్థలు పిల్లల విద్యను పక్కనబెట్టి బందిఖానాల్లా మారుతున్నాయన్న అభిప్రాయం ప్రజలలో వ్యక్తమవుతోంది. మామిడి తోటలోని అద్దె భవనానికి తరలించిన గురుకుల పాఠశాలపై పర్యవేక్షణ పూర్తిగా లేకపోవడం వల్ల సమస్యలు మరింత తీవ్రరూపం దాల్చు తున్నాయని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

### విద్యార్థులతోనే వంట పనులు,గిన్నెలు తోమిస్తున్న సిబ్బంది.

మల్లంపల్లి గురుకుల పాఠశాలలో విద్యార్థులను చదువు నుంచి దూరం చేసి ప్రతిరోజూ వంటశాలలో పనులు చేయిస్తున్నారన్న ఆరోపణలు ఉ న్నాయి. వంట కార్మికులు చేయాల్సిన పనులను విద్యార్థులకు మోపుతూ, గిన్నెలు తోమించడం, సరుకులు మోపించడం లాంటి పనులు చేయిస్తున్నారని తల్లిదండ్రులు మండి పడుతున్నారు. ఉపాధ్యాయులే ఈ కార్యకలాపాలకు విద్యార్థులను పంపుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చిన్నారుల ఆరోగ్యం, వారి హక్కులను ఉల్లంఘించే ఈ ధోరణిపై జిల్లా అధికారుల దృష్టి ఎప్పుడు పడుతుందోననే సందేహం నెలకొంది.

### వినియోగంలో లేని ఆర్వో ప్లాంట్

**బోరు నీరే త్రాగునీరు..**



గురుకుల పాఠశాలలో త్రాగునీటి సమస్య తీవ్రమైంది. ఆరో ప్లాంట్ ఉన్నప్పటికీ దాన్ని ఉపయోగించకుండా, మెయింటె నెన్స్ పేరుతో పక్కన పెట్టేశారని సమాచారం. స్నానం, శుభ్రత అవసరాలకు వినియోగించే బోరు నీటినే విద్యార్థులు తాగాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంతేకాదు, మంచినీటి పైప్‌లైన్‌కు సమాంతరంగా డ్రైనేజ్ పైప్ ఉండడంతో కాలుష్యం అధికమై విద్యార్థుల ఆరోగ్యం ప్రమాదంలో పడుతోందని తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### మెనూ ఒకటి.. ఇస్తున్న భోజనం మరొకటి...

గురుకుల పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం స్పష్టంగా మెనూ జారీ చేసినప్పటికీ ఇక్కడ పరిస్థితి భిన్నంగా ఉందని తల్లిదండ్రుల ఆరోపణ. చవకైన కూరగాయలు, సరిగా ఉడకని అన్నం, రుచి పచ్చిలేని కూరలతో భోజనం అందిస్తున్నారు అని, పిల్లలకు అవసరమైన పౌష్టికాహారం అందక పోవడంతో చాలామంది విద్యార్థులు ఆకలిగానే ఉండాల్సి వస్తోందని తల్లిదండ్రులు వాపోతున్నారు. వంట కాంట్రాక్టర్, పాఠశాల నిర్వహణ మధ్య లాభాల పొత్తు ఉండొచ్చని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### తక్షణ చర్యలు తీసుకోవాలి. తల్లిదండ్రుల డిమాండ్.

గురుకుల్లో జరుగుతున్న ఈ నిర్లక్ష్య వ్యవహారాలపై ఉన్నతాధికారులు వెంటనే దృష్టి సారించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, విద్య కోసం ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలలు ఇలాంటి వివాదాలకు కేంద్రంగా మారకూడదని, పర్యవేక్షణను బలోపేతం చేయాలని కోరుతున్నారు.

### అన్నీ బాగానే ఉన్నాయి.

**ప్రిన్సిపల్ అంకయ్య.**



ఈ ఆరోపణలపై ప్రిన్సిపల్ అంకయ్యను ప్రశ్నించగా, పొంతనలేని సమాధానాలు ఇస్తూ, ఏ సమస్యలు లేవు, అన్నీ సవ్యంగానే సాగుతున్నాయి అనే సమాధానంతో తప్పించుకునే ప్రయత్నం చేశారూ. కొంతమంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని ఒప్పుకుంటూనే పరిస్థితి అంత తీవ్రమేమీ కాదని సమాధానం ఇవ్వడం కోసమెరుపు.

# కాకులమర్రి లక్ష్మణ్ బాబును అభినందించిన కేసీఆర్.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,**

ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఏటురునాగారం బిఆర్ఎస్ పార్టీ మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాకులమర్రి శ్రీలతను భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాకులమర్రి లక్ష్మీనరసింహారావును అభినందించారు. రాష్ట్ర చరిత్రలోనే భారీ మెజార్టీతో గెలిపించినందుకు కాకులమర్రి శ్రీలతను అభినందించి ఏటూరునాగారంలో మంచి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని కేసీఆర్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబుకు సూచించారు తదనంతరం కేసీఆర్ ఆశీర్వాదం తీసుకుని కేసీఆర్ సతీమణి శోభమ్మను కూడా కలిసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు ములుగు నియోజకవర్గ సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ తో చర్చించారు. ములుగు జిల్లాలో బిఆర్ఎస్ పార్టీని పటిష్టంగా చేసి రాబోయే రోజుల్లో గులాబీ జెండా ఎగరవేయాలని కాకులమర్రి లక్ష్మణ్ బాబుకి కేసిఆర్ సూచించారు.



# ఆర్థిక చేయుతను అందించిన తుడుం దెబ్బ రాష్ట్ర విద్యార్థి అధ్యక్షులు కొప్పుల రవి

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త**



సమ్మక్క సారలమ్మ తాడ్వాయి మండలంలోదశ దిన కార్యక్రమానికి కొప్పుల రవి ఆర్థిక సాయం అందించారు. తుడుందెబ్బ మండల అధ్యక్షులు మోకాళ్ళ వెంకటేష్ సూచనల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. ఇటీవల జరిగిపోయినటువంటి తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరబోయిన మోహన్ రావు తండ్రి అయినటువంటి గౌర బోయిన పరమయ్య దశ దిన కార్యక్రమానికి తుడుం దెబ్బ ఆర్థిక చేయుతను అందించినట్లు తెలిపారు. సమ్మక్క సారలమ్మ తాడ్వాయి తుడుందెబ్బ మండల కమిటీ ద్వారా 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయంగా అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో తుడుందబ్బ మండల నాయకులు తాటి సురేష్ ,గంగారం తుడుందెబ్బ గ్రామ కమిటీ అధ్యక్షులు గౌరబోయిన కుమార స్వామి ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ములుగు వార్త

# చట్ట వ్యతిరేకంగా సంబరాలు జరుపుకుంటే కఠిన చర్యలు.

**ఎస్పి సుధీర్ రామనాథ్ కేకాన్ ఐపిఎస్.**
**ప్రజలు భద్రతకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని సూచన.**
**మద్యం తాగి వాహనాలు నడపరాదని హెచ్చరిక.**
**జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎస్పి.**



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** ములుగు జిల్లా ఎస్పి సుధీర్ రామనాథ్ కేకాన్ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో శాంతి, ఆరోగ్యం, ఆనందం అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎస్పి ప్రజలకు ముఖ్యమైన భద్రతా సూచనలు చేస్తూ నూతన సంవత్సరం వేడుకలను భద్రతా నియమాలను పాటిస్తూ ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపే వాహనదారులు సీటుబెల్ట్ వినియోగించాలని తెలిపారు. అధిక వేగం, ర్యాష్ డ్రైవింగ్, స్టంట్లు చేయడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని, రాత్రి వేళల్లో అప్రమత్తంగా వాహనాలు నడపాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో చట్ట విరుద్ధ చర్యలు, అసభ్య ప్రవర్తనకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పిల్లలు, మహిళలు, వృద్ధుల చలి ఎక్కువగా ఉన్నందున ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా పోలీస్ సహాయానికి డయల్ 100 కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

**సురేష్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి.**
**మంగపేట మండలంలో యూరియా నిల్వలను ఆకస్మిక తనిఖీ చేసిన వ్యవసాయ శాఖ అధికారులు.**
**తనిఖీలకు సంబంధించిన ఫోటోలు తీయలేదన్న అధికారులు.**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** ఎరువులను అధిక ధరలకు విక్రయించడంలో ముందుండే మంగపేట మండలంలోని ఎరువుల విక్రయదారులపై జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీలు చేసినట్టు పత్రికా ప్రకటన విడుదల చేశారు. కానీ ఎరువుల షాపులలో తనిఖీలు నిర్వహించిన ఫోటోలు తీయలేదని తెలిపారు. మంగపేట మండలంలోని వివిధ ఎరువుల డీలర్ అవుట్‌లెట్లను జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ ,ఏటూరునాగారం ఏడీఏ అవినాష్ వర్మ తో కలిసి తనిఖీ చేశారు. మంగపేట మండలంలో ఎరువుల సరఫరా పారదర్శకంగా ఉండేలా చర్యలు చేపడుతున్నామని ఈ తనిఖీల్లో భాగంగా డీలర్ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న యూరియా నిల్వలను నీ।జునిళీ యాప్ ద్వారా ధృవీకరించారు. స్టాక్ రిజిస్టర్లు, విక్రయ వివరాలు, బిల్లింగ్ ప్రక్రియలను పరిశీలించి, ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలను కచ్చితంగా పాటించాలని డీలర్లకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన మేరకు యూరియా సరఫరా నిరంతరం కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఎరువుల అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలు జరిగితే టోల్ ఫ్రీ నంబర్ 18004257109 కు కాల్ చేసినచో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లాలో 814 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నదని... ఇంకనూ 2354 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయుటకు సిద్ధంగా ఉన్నదని రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని తెలియజేశారు.

## విశ్వబ్రాహ్మణ మిత్రుడికి సంగం ఆర్థిక సహాయం


గోవిందరావుపేట ప్రభాతవార్త.



మండలం లోని పసర గ్రామానికి చెందిన శ్రీరామోజు వెంకట నారాయణ 70 సం"అనారోగ్యంతో ఇటీవలే మరణించగా విషయం తెలుసుకున్న. విశ్వబ్రాహ్మణ సంఘం గ్రామ అధ్యక్షుడు తుంగతుర్తి రామాచారి ఆధ్వర్యంలో మంగళవారం మృతుడి కుమారుడు పరిపూర్ణ చారి కి 6000 రూపాయలు 25 కేజీల బియ్యం ఆర్థిక సహాయంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తుంగతుర్తి రామాచారి మాట్లాడుతూ, నిరుపేద కుటుంబానికి చెందిన వెంకటనారాయణ గత 50 సంవత్సరాల నుండి పసర గ్రామ రైతులకు వివిధ ఇంటి పనిముట్లు చేసేవారని ఆయన మరణించడం చాలా బాధాకరం. కుటుంబానికి అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ... విశ్వబ్రాహ్మణ సంఘం గ్రామ కమిటీ సభ్యులు సెగ్గోజు రవీంద్ర చారి, సిరిపల్లె శ్రీనివాస చారి, సలేంద్ర సురేష్, రుద్రోజు సత్యనారాయణ, ములుకోజు శ్రీనివాస్ చారి, శ్రీరామోజు చిదంబరచారి, బత్తుజు బ్రహ్మం, గాజోజు వెంకటాచారి, పబ్బోజు రాములు, చింతోజు శ్రీనివాస చారి, సలేంద్ర వెంకటేశ్వర్లు, నీలకంఠ సంతోష్, కూరెల్లి ఉపేంద్ర చారి, కూర కోటి, రామగిరి బ్రహ్మం, చింతోజు సుమన్, కూరెల్లి ప్రవీణ్, గోపాలపురం శ్రీనివాస చారి , పబ్బోజు యాకయ్య, తాటికొండ శ్రీనివాస చారి, కొండపర్తి భాస్కర చారి, పర్వతోజు సదానంద చారి, గుమ్మడి ఉపేంద్ర చారి, అనుముల శ్రీనివాస్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## రామప్ప దేవాలయం ను సందర్శించిన హైదరాబాద్ అడిషనల్ సిపి

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాత వార్త :



మండలం లోని పాలంపేట గ్రామంలో గల ప్రపంచ ప్రసిద్ధిగాంచిన రామప్ప దేవాలయం ను మంగళవారం హైదరాబాద్ క్రైమ్ అడిషనల్ సిపి శ్రీనివాస్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు . ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు స్వాగతం పలికి ప్రత్యేపూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు దేవాలయం ఈవో బిల్లా శ్రీనివాస్ శాలువాలతో సత్కరించారు. ఆలయ చరిత్ర, శిల్పకళ ప్రాముఖ్యతను టూరిజం గైడ్ గోరంటల విజయ్ కుమార్ వివరించారు. అనంతరం రామప్ప చెరువు ను సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట ఎస్సై చల్లా రాజు, టూరిస్ట్ పోలీస్ లు ఉన్నారు

## ఘనంగా ముక్కోటి ఏకాదశి పండగ వేడుకలు

గోవిందరావుపేట ప్రభాతవార్త.

మండలంలో ముక్కోటి ఏకాదశి పండుగ వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుతున్నారు. పసర గ్రామంలోని రామాలయంలో ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేయడంతో భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని మొక్కులు చెల్లించారు. ఆలయ ప్రధాన అర్చకులు డింగిరి రంగాచార్యులు భక్తులకు ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక ప్రార్థన తీర్థప్రసాదాలను అందజేశారు. ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్న ముక్కోటి ఏకాదశి పండుగ వేడుకలను మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో ఆడంబరంగా జరుపుకున్నారు. ఉదయం నుండి బస్సులు ఒకరు ఒకరు ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు స్వయం గాను సోషల్ మీడియా ద్వారా తెలియజేస్తున్నారు.



## వాడ బలిజల ఐక్యత కృషిచేద్దాం దర్రా దామోదర్ అధ్యక్షులు

వెంకటాపురం,ప్రభాతవార్త



వాడబలిజ అందరం ఐక్యం కావాలని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దర్రా దామోదర్ అన్నారు. మహారాష్ట్ర గచ్చిబౌలి జిల్లా సిరవంచి మండలం లో జరిగిన భారీ బహిరంగ సభకు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఈ భారీ బహిరంగ సభకు ఆహ్వానించినందుకు ధన్యవాదాలు తెలిపారు. మహారాష్ట్రలోని శిరవంచతో తెలంగాణ రాష్ట్రానికి ఎంతో అనుబంధం ఉందన్నారు. ఈ బహిరంగ సభలో వాడవలిజ నినాదాలు చేశారు .బహిరంగ సభకు మల్లికార్జున్, గార ఆనంద్, జనార్ధన్, తోట ప్రశాంత్ ,సూరిబాబు, రఘుపతిరావు, నాగార్జున రావు, భాస్కర్, నారాయణ ,సురేష్ ,రాంప్రసాద్ ,సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతు నేస్తం కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి ; సురేష్ కుమార్

మంగపేట డిసెంబర్30, ప్రభాతవార్త



మంగపేట మండలంలోని గంపినిగూడెం లోని రైతు వేదికలో మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి వి.సురేష్ కుమార్, ఏటూరునాగారం సహాయ సంచాలకులు అవినాష్ వర్మ, హాజరయ్యారు. ఆకార్యక్రమం లో పై అధికారుల సలహాలు తీసుకుని ముందుకు వెళ్తున్నట్లు డిఏఓ సురేష్ కుమార్ తెలిపారు. మంగపేట మండలంలో రైతులకు సరిపోను యూరియా నిలవలు ఉన్నాయని రైతులు అనవసరంగా కంగారు పడాల్సిన అవసరం లేదని, డీలర్లు యూరియా కోసం వచ్చిన రైతులకు లింకులు అంతగడితే చర్యలు తప్పవని అయన హెచ్చరించారు. రైతు వేదిక లో రైతు నేస్తం ప్రోగ్రామ్ లో పాల్గొన్న అనంతరం మండలం లోని జిల్లా వ్యవసాయ అధికారికి కేటాయించిన ఎరువుల దుకాణాలలో తనిఖీలు చేశారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని డీలర్స్ కి సూచించారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి నేదునూరి చేరాలు. ఏఇఓ ఆక మహేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పర చెరువు కు హద్దులు ఏర్పాటు.

మంగపేట డిసెంబర్ 30, ప్రభాతవార్త.



మంగపేట మండలం లోని రోజున బోర్ నర్సాపూర్ గ్రామ శివారులో గల ఉప్పర నరసయ్య చెరువు ఆ క్రమణకు గురవుతుందని మంగపేట తహసీల్దార్ తోట రవీందర్ కు స్థానిక నాయకులు, ఆయకట్టు రైతులు పిర్యాదు చేయడంతో ఆయా కట్టు రైతుల కోరిక మేరకు, మండల తహసిల్దార్, తోట రవీందర్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ సతీష్ చంద్ర ములుగు, మండల సర్వేయర్ ఎస్ కి సఫియా, తో సంయుక్తంగా రైతులు, పిర్యాదు దారుల సమక్షంలో సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత రైతులు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మందారపు శ్రీనివాస్, ట్రైనింగ్ సర్వేయర్లు అనూష, జీవనాధ్, అరుణ్ తదితరులు పాల్గొనారు.




## విదేశీ విద్యకు వెళ్లే వారికి గుడ్ న్యూస్.

ఉచితంగా ఐల్ట్స్ శిక్షణ.

వరంగల్ బిసి స్టడీ సర్కిల్ అధ్వర్యంలో నిర్వహణ.డిగ్రీ, బీటెక్, విద్యార్థులు అర్హులు. ధరఖాస్తులకు గడువు పొడిగింపు.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.బీసి స్టడీ సర్కిల్స్ ద్వారా ఐఈఎల్టిఎస్ (ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టెస్టింగ్) విదేశాలలో వున్న అత్యున్నత విశ్వవిధ్యాలయాలలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఇవ్వబడుతున్న అంతర్జాతీయ స్కాలర్ షిప్పులు పొందడం లక్ష్యంగా నిర్మాణాత్మక అవగాహన సెషన్లు, ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు స్టడీ సర్కిల్ ఇన్చార్జి డైరెక్టర్ ఎం.నర్సింహస్వామి ఒక ప్రకటనలో తెలిపారు.పైన తెలుపబడిన అవగహన కార్యక్రమాలకు మరియు ఐఈఎల్టిఎస్ శిక్షణ తరగతులుకు హాజరు అవుటకు ఆసక్తి ఉన్న గ్రాడ్యుయేషన్ (ప్రొఫెషనల్, నాన్ ప్రొఫెషనల్) ఉత్తీర్ణత పొందిన అభ్యర్థులు ఉచిత శిక్షణ కోసం దరశాస్తు చేసుకోవడానికి జనవరి 11వ తేదీ వరకు గడవు పొడిగించినట్లు జిల్లా బిసి సంక్షేమాధికారి ఎం.నర్సింహస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. టి.జి. బిసి స్టడి సర్కిల్ web site»»www. tgbcstudycircle. cgg.gov.in"ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 0870 2571192, 04024071178 నెంబరును సంప్రదించాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎం.సర్దార్ సింగ్ తెలిపారు.

## పసర నూతన ఎస్సైగా తాజుద్దీన్

గోవిందరావుపేట ప్రభాతవార్త



పసర నూతన ఎస్సైగా తాజుద్దీన్ నియామకయ్యారు. ఇక్కడ పనిచేసిన ఎస్.ఐ.అచ్చ కమలాకర్ మేడారంలో నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడంతో, అక్కడికి బదిలీ అయిన విషయం తెలిసిందే భూపాలపల్లి లో సిసిఎస్ క్రైమ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న తాజుద్దీన్ పసరా పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా బుధవారం బాధ్యతలు స్వీకరించనున్నారు.కాగా ఎస్సై తాజుద్దీన్ గతంలో వెంకటాపూర్ (రామప్ప), ములుగు, ఏటూరు నాగారం, ఎస్సైగా పనిచేశారు.

## వైభవంగా ముక్కోటి వేడుకలు

ఉత్తర ద్వార దర్శనం ద్వారా దివ్య దర్శనం



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం డిసెంబర్ 30:** మండల కేంద్రంలోని శ్రీ సీతా రామచంద్రస్వామి ఆలయంలో మంగళవారం ముక్కోటి ఏకాదశి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 5 గంటల 30 నిమిషాలకు ఉత్తర ద్వార దర్శనం ద్వారా భక్తులు స్వామి వారిని దర్శించు కున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఎల్లాప్రగడ నాగేశ్వరరావు శర్మ బృందం ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు అర్చనలు జరిపించారు . ఈ సందర్భంగా స్వామి వారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం అర్చకులు భక్తులకు ముక్కోటి ఏకాదశి విశిష్టతను తెలియజేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయ కమిటీ, ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అలవాల శ్రీనివాస్, కత్తెర శ్రీనివాస్. తాడూరి దీన బాంధవ స్వామి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చిత్త శుద్ధితో యువత లక్ష్యాన్ని చేరుకోవాలి

ధర్మసాగర్ డిసెంబర్ 30 (ప్రభాతవార్త )

:చిత్త శుద్ధితో యువతలక్ష్యాన్ని చేరుకోవాలని,యువత పై దేశ భవిష్యత్ ఆధారపడి ఉందని ధర్మసాగర్ ఎంపీడీవో అనిల్ కుమార్,ఎస్సై దిలీప్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మంగళవారం ధర్మసాగర్,వేలేర్ బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ ను మేరా యువభారత్ వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ ఆదేశం అనుసారంగా ఏర్పాటు చేశారు. స్పోర్ట్స్ మీట్ లో గెలుపొందిన విజేతలకు ఎస్సై దిలీప్, ఎంపిడిఓ అనిల్ కుమార్ వారి చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందన్నారు. యువత చెడు వ్యసనాల బారిన పడకుండా సన్మార్గం వైపుగా పయనించాలని కోరారు.ఒక గమ్యం లక్ష్యం వైపు దూసుకెళ్లాలని,ఆటల్లో గెలుపు ఓటమిలో సహజం కానీ ఆటను ఒక స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. జిల్లా, రాష్ట్ర, దేశ



అంతర్జాతీయ స్థాయిల్లో ఆటల్లో రాణించి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలి తల్లిదండ్రుల ఆశయాల కనుగుణంగా సమాజంలో గౌరవంగా జీవించాలని యువతను కోరారు. ఈ కార్యక్రమంలో మేర యువ భారత్ వాలంటీర్ మండ రాజేష్,ఇనపల్లి రమేష్,పిడి శ్రీనాథ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉపాధ్యాయులు ప్రభాకర్, భాస్కర్,గణేష్, వేణు, గోపాలకృష్ణ, బాబురావు,మంజుల,రవళి,యూత్ సభ్యులు,వివిధ ప్రాంతాలకు చెందిన యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలి



డిసెంబర్ 30, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:ఇంటర్, డిగ్రీ ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .మంగళవారం హన్మకొండ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పి.డి.ఎస్.యు. మహాసభ దీక్షిత్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బి. నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కాలేజీల్లో చదువుతున్న పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సౌకర్యం కల్పించకపోవడంతో విద్యార్థులంతా అర్థాకలితో చదువులు కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామని చెప్పి మోసం చేసిందని, నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయకుండా విద్యార్థులను మోసం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కాలేజీల్లో చదివే ఇంటర్ విద్యార్థులకు ఐఐటి, జేఈఈ మెయిన్స్, నీట్ లాంటి వివిధ ఎంట్రెన్స్ పరీక్షలకు నిపుణులైన అధ్యాపకులచే శిక్షణ క్లాసులు బోధించాలని, ల్యాబ్ ,లైబ్రరీ , కంప్యూటర్ లాంటి మౌలిక సౌకర్యాలు కల్పించాలని, ఇంటర్ డిగ్రీ చదువుతున్న బాలురందరికీ ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పి.డి.ఎస్.యు. రాష్ట్ర నాయకులు బి.అజయ్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని, ప్రజాస్వామిక లక్షణాలను అలవర్చుకుని శాస్త్రీయ విద్య సాధన కోసం, ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం విద్యార్థులంతా సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. జిల్లా నాయకులు వంశీ, కార్తీక్ లు ప్రసంగించారు.అనంతరం పి.డి.ఎస్.యు. హన్మకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన కమిటీని 15 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా దీక్షిత్, ఉపాధ్యక్షులుగా అజయ్, ప్రధాన కార్యదర్శిగా చరణ్, సహాయ కార్యదర్శిగా డి.అర్చన, కోశాధికారిగా శివ, సభ్యులుగా ఎ. చరణ్, సిద్ధు, రాహుల్, భూక్య వీరన్న, చైతన్య, లవ కుమార్, రితీష్, అఖిల్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మహాసభ పలు తీర్మానాలు ఆమోదించడం జరిగింది.

## పౌర హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించాలి



కాజీపేట్ డిసెంబర్30(ప్రభాతవార్త)

కాజీపేట్ మండలంలోని పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్,బౌసింగ్, సుంచు.రవీందర్,(దళిత భవన ప్రంట్)పుట్ట. రవి(ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీసభ్యులు)ఎం.ఈ.ఓ,మనోజ్,కార్పొరేటర్, అబూబకర్,సింగారు.రవి ప్రకాష్,హెడ్మాస్టర్,కాజీపేట,ఎస్సై.కాజీపేట్, వారు మాట్లాడుతూపౌర హక్కుల అవగాహన అంటే జాతి, మతం,లింగం,ప్రాంతం వంటి భేదాలు లేకుండా ప్రతి పౌరుడికి లభించే ప్రాథమిక స్వేచ్ఛలు, సమాన అవకాశాలు గురించి ఇందులో ఓటు హక్కు,వాక్ స్వాతంత్రం,సమాన పని,విద్య,న్యాయం పొందే హక్కు,వివక్షకు వ్యతిరేకంగా రక్షణ వంటివి ముఖ్యమైనవి,వీటిని రక్షించుకోవడానికి,రాజ్యాంగం,చట్టాలు ఉన్నాయని ఈ హక్కుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం,వాటిని కాపాడటం పౌర సమాజం యొక్క బాధ్యత.ప్రభుత్వాలు, ఇతర వ్యక్తుల జోక్యం లేకుండా పౌరులు తమ జీవితాలను స్వేచ్ఛగా జీవించడానికి, సామాజిక, రాజకీయ జీవితంలో పాల్గొనడానికి వీలు కల్పించే హక్కులే పౌర హక్కులు.వీటిని ప్రాథమిక హక్కులు అని కూడా అంటారు, ఇవి భారత రాజ్యాంగంలో పొందుపరచబడ్డాయి.ముఖ్యమైన పౌర హక్కులు:సమానత్వపు హక్కు కుల, మత, లింగ, జాతి ఆధారంగా వివక్ష చూపకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించడం (అధికరణ 14 18).వాక్ స్వాతంత్ర్యపు హక్కు భావాలను స్వేచ్ఛగా వ్యక్తీకరించడం, పత్రికా స్వాతంత్రం.జీవించే హక్కు గౌరవప్రదంగా జీవించే హక్కు, ఇది అన్నిటికంటే ప్రాథమికమైనది.విద్య హక్కు ప్రతి పౌరుడికి విద్య పొందే హక్కు.ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో పాల్గొనడానికి, తమ నాయకులను ఎన్నుకోవడానికి అవకాశంపౌర హక్కుల దినోత్సవాలు వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ హక్కుల గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. అన్నారు.

## కుటుంబ సమేతంగా వెంకటేశ్వర స్వామి ని దర్శించుకున్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

ప్రభాతవార్త సుబేదారి:

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని నీలిమ రాజేందర్ రెడ్డి గారు మరియు కుటుంబ సభ్యులు తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా కలియుగ ప్రత్యక్ష దైవంగా భావించే శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఉత్తర ద్వారం ద్వారా వైకుంఠ దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర ప్రజల సుఖసంతోషాలు, నియోజకవర్గ అభివృద్ధి, సమగ్ర సంక్షేమం కోసం స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.



## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ స్నేహ శబరీష్

ప్రభాతవార్త సుబేదారి:

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ జిల్లా సర్వసభ్య సమావేశం మంగళవారం హనుమకొండ సమీకృత జిల్లా కార్యాలయ భవనంలోని (కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్), సుబేదారిలో జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు శ్రీమతి స్నేహ శబరీష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది.ఈ సమావేశానికి ముందు జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు శ్రీమతి స్నేహ శబరీష్ , రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులతో కలిసి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వ్యవస్థాపకులు జీన్ హెన్రీ డ్యూనాంట్ మరియు రక్తదాన ఉద్యమ పితామహులు (ఫాదర్ ఆఫ్ బ్లడ్ డొనోర్స్) కార్ల్ ల్యాండ్‌స్టెనర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ముందుగా హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా 2022-23, 2023-24 మరియు 2024-25 సంవత్సరాలకు సంబంధించిన వార్షిక నివేదికలు, ఆడిటెడ్ అకౌంట్లు, అలాగే రాబోయే సంవత్సరానికి ఆదాయ-వ్యయ అంచనాలను సర్వసభ్యులకు వివరించారు.




## రవీంద్ర భారతిలోముదిరాజ్ సర్పంచులకు మంత్రి గణ సన్మానం

రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 30



ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో హైదారాబాద్ రవీంద్రభారతిలో ఇటీవల రాష్ట్రంలో ముదిరాజ్ సంఘం కులానికి చెందిన వారు సర్పంచ్ గెలుపొందిన సందర్భంగా రాయపర్తి మండల లోని గట్టికల్ సర్పంచ్ గా హేమలత కాశినాదం, కొండాపురం సర్పంచిగా కనుకుంట్ల మంజులఅశోక్ లను రాష్ట్ర మంత్రి వాకాటి శ్రీహరి, రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు బండ ప్రకాష్, ఎంపీ ఈటెల రాజేందర్ కలిసి సర్పంచులను శాలువతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మన కులాన్ని గుర్తించి సర్పంచిగా టిక్కెట్ ఇచ్చి గ్రామ అభివృద్ధికి తోడువడ్డ గ్రామ మండల జిల్లా రాష్ట్ర నాయకులకు అందరికీ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను.

## కమ్మరిపేటలో ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు

ధర్మసాగర్ డిసెంబర్ 30 (ప్రభాతవార్త ):



హనుమకొండ జిల్లా వేలేరు మండలం కమ్మరిపేట గ్రామ పంచాయతీ భవనంలో గ్రామ ప్రజల సమస్యలను సులభంగా తెలియజేసేందుకు కమ్మరిపేట గ్రామపంచాయతీ భవనంలో ఫిర్యాదుల పెట్టెను గ్రామ సర్పంచ్ జోడు ముంతల కిరణ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రజల సూచనలు, ఫిర్యాదులు ఎంతో అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సౌజన్య, ఉపసర్పంచ్ సూర్యనారాయణ పాల్గొని ప్రజలు తమ సమస్యలను ఫిర్యాదుల పెట్టె ద్వారా తెలియజేయాలని కోరారు. ఫిర్యాదులను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని వారు హామీఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని సర్పంచ్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని అభినందించారు.

## నేడు వరంగల్ I డిపోలో డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం

డిసెంబర్ 30, ప్రభాతవార్త హన్మకొండ టౌన్



:నేడు బుధవారం 31122025 న టిజిఎస్ ఆర్టిసి వరంగల్ 1 డిపోలో ప్రయాణికుల సౌకర్యార్థం డయల్ యువర్ డి ఎం ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ పుప్పాల అర్పిత ఒక ప్రకటనలో తెలియజేశారు. బుధవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు 9959226047 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని కోరారు. ముఖ్యంగా హైదారాబాద్, నిజామాబాద్, సిద్దిపేట, పాలకుర్తి, తరిగొప్పుల తదితర రూట్లలో ప్రయాణించే ప్రయాణికులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సలహాలు, సూచనలు తెలియజేసి డిపో అభివృద్ధికి తోడ్పడవలసిందిగా డిపో మేనేజర్ పుప్పాల అర్పిత ఒక ప్రకటనలో కోరారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న వరంగల్ ఎంపీ కడియం కావ్య

.ప్రభాతవార్త సుబేదారి

:వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా తిరుమల శ్రీవారిని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కుటుంబ సమేతంగా వైకుంఠ ద్వార ప్రవేశం చేసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వీరికి వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా.. ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలని, రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వైకుంఠనాథుడిని ఎంపీ డా.కడియం కావ్య వేడుకున్నారు.




# సమిష్టి కృషితో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన

## జిల్లాలో పారిశ్రామిక, పని ప్రదేశాల్లో స్పెషల్ డ్రైవ్

## సమన్వయ సమావేశంలో సిపి సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ క్రైం డిసెంబర్ 30 ప్రభాతవార్త**

ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన సాధ్యమని కమిషనర్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు, ఆపరేషన్ స్మైల్ 12 లో భాగంగా మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వరంగల్ హనుమకొండ జనగాం జిల్లాల అధికారులు పోలీసులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమన్వయ సమావేశం అదనపు డీసీపీ ఎన్ రవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపి సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు నిబంధనల ప్రకారం జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాల్లో,



షాపుల్లో, ప్రమాదకర ప్రాంతాల్లో కార్మిక శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీస్ యూనిట్, చైల్డ్ హెల్ప్ లైన్, స్మోప్, షేర్, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా స్వచ్ఛంద సంస్థల సహకారంతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అన్నారు. గత ఆపరేషన్ స్మైల్ ముస్కాన్ కార్యక్రమం ద్వారా 339 బాలలను రెస్క్యూ చేసామని, 26 ఎఫ్ఐఆర్ లు, 160 జిఆర్ లు నమోదు చేశామని అన్నారు. పద్నాలుగు సంవత్సరాల లోపు బాల బాలికలు పనిచేస్తున్నట్లు గుర్తిస్తే బాల కార్మిక నిర్మూలన చట్టం ప్రకారం సంబంధిత యజమానులపై చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలని, పద్దెనిమిది సంవత్సరాల లోపు బాల బాలికలు పనిచేస్తున్నట్లు గుర్తిస్తే బాలల న్యాయ చట్టం ప్రకారం యజమానులపై కేసులు నమోదు చేయాలని అన్నారు. రోజు వారీ నివేదికలు కార్మిక శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారి ఆధ్వర్యంలో సేకరించి నివేదికలు అందజేయాలని అన్నారు, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీస్ యూనిట్ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ వినోద, ఎస్సిఎల్పి డైరెక్టర్ బుర్ర అశోక్ కుమార్, బాలల సంక్షేమ సమితి ఛైర్పన్ లు ఉప్పలయ్య, వసుధ, సభ్యులు డాక్టర్ పరికి సుధాకర్, జిల్లా బాలల పరిరక్షణ అధికారులు ఎస్ ప్రవీణ్ కుమార్, ఎల్ రవికాంత్, ఉమా, చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్స్ ఎస్ భాస్కర్, కల్పన, రవికుమార్ ఎ.హెచ్.టి.యు ఎస్ఐ సుధాకర్, భాగ్యలక్ష్మి డబ్ల్యూ.ఎ.ఎస్.ఐ సముద్దీన్ హెచ్సి పీసీ శ్రీనివాస్, రాములు, బత్తుల కరుణ, ప్రోగ్రాం ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్, మై ఛాయిస్ ఫౌండేషన్ స్టేట్ కో ఆర్డినేటర్ జన్ను క్రాంతి, షేర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు బి జమున, పోలీస్ సిబ్బంది, కార్మిక శాఖ అధికారులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు

## దేశంలో ప్రజాస్వామ్యం సంక్షోభంలో పడింది

### జిల్లా కాంగ్రెస్ నేత సాయిలి ప్రభాకర్

### ప్రజా ఉద్యమానికి సిద్ధం కావలసిన సమయం ఆసన్నమైంది

**గీసుగొండ ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి బిల్లు పాస్ చేసిన మార్పులపై జిల్లా కాంగ్రెస్ నేత సాయిలి. ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు .గత ప్రభుత్వం తప్పిదం వల్ల గ్రామీణ ప్రాంతాలో పనులు దొరకక గ్రామాల నుండి ప్రజలు యువకులు బస్తీలకు వలసలు వెళుతూ ఉంటే అప్పుడు "యూపీఏ చైర్పర్సన్ సోనియా గాంధీ " కాంగ్రెస్లో ఉండబడే మేధావి వర్గం ఆలోచన చేసి ఒక సుదీర్ఘమైన నిర్ణయం తీసుకున్నారు ."అదే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం" తీసుకొచ్చి వలసలు అరికట్టి పేద ,బీద ప్రజలందరికీ ఒక వజ్రం లాంటి పథకాన్ని ఇచ్చినటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ .స్వతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించి దేశ అభివృద్ధి నిర్మాణంలో మహోన్నత కార్యక్రమాలతో కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్లిందని తెలిపారు .బిజెపి ప్రభుత్వం గాంధీ ,నెహ్రూ, ఇందిరా గాంధీ, చరిష్మా పేరు కూడా లేకుండా చేయాలని చూస్తుంది. దీనికి కాంగ్రెస్ శ్రేణులందరం ప్రజా ఉద్యమానికి సిద్ధం కావాలని కోరారు.

## స్కూల్ విద్యార్థులకు సిపిఆర్ పై శిక్షణ

**వరంగల్ సిటి డిసెంబర్30 ప్రభాతవార్త**



వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆదేశాల మేరకు డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ మంగళవారం శివనగర్ డాన్ బాస్కో ఎన్జీవో స్కూలు విద్యార్థులకు టీచర్లకు సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు, సిపిఆర్ పై శిక్షణ ఇవ్వడం జరిగింది.స్ట్రీట్ చిల్డ్రన్స్ సంక్షేమం కొరకు డాన్ బాస్కో ఎన్జీవో సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాలు విద్యార్థినీ విద్యార్థుల మానవ వికాసానికి దోహదపడతాయని తెలిపారు.సంక్రమిత వ్యాధులు,అసంక్రమిత వ్యాధులు,సిపిఆర్ ద్వారా వచ్చే ప్రమాదాల గురించి అవగాహన కల్పిస్తూ,శిక్షణ ఇచ్చారు.వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత ఐజినిక్ ఫుడ్ వాటర్ తీసుకోవడం వలన వ్యాధులను అరికట్టవచ్చునని,అలాగే ఈగల,దోమల వలన వచ్చే మలేరియా,ఫైలేరియా, డెంగ్యూ,చికెన్ గునియా, మెదడువాపు మొదలగు వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. మానవ జీవన శైలిలో ఆరోగ్యానికి ఎలాంటి అగాతం కలగకుండా అసంక్రమిత వ్యాధులు, దయాబెటిస్,హైపర్ టెన్షన్, క్యాన్సర్,గుండె సంబంధిత వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరికైనా అపస్మారక స్థితి లో ఉంటే వెంటనే సిపిఆర్ టెక్నిక్స్ ద్వారా వారి ప్రాణాన్ని కాపాడవచ్చాని తెలిపారు.వైద్య ఆరోగ్యశాఖ సేవలు అవసరమని డాన్ బాస్కో ఎన్జీవో సమస్త యజమాన్యం కోరడం వలన దానికి అనుగుణంగా వైద్య ఆరోగ్యశాఖ తగిన సలహాలు ,సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డాన్ బాస్కో విద్యార్థిని విద్యార్థులు,టీచర్లు,సంస్థ యాజమాన్యం పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో ఉద్యోగ మేళా ప్రారంభం

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 30 ప్రభాతవార్త :**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డిగ్రీ, పీజీ ఫైనల్ ఇయర్ విద్యార్థులకోసం ఉద్యోగ మేళాను మంగళవారం కళాశాల ఎంబీఏ విభాగంలో నిర్వహించారు. ఈ ఉద్యోగ మేళాను కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుంకరి జ్యోతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆచార్య సుంకరి జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఉద్యోగ మేళాలో కే-12 టెక్నోవిజన్, అనుదీప్ ఫౌండేషన్ సంస్థలు పాల్గొని పేరెంట్ రిలేషన్ ఆఫీసర్ తదితర ఉద్యోగాలకోసం ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉద్యోగ మేళా మంగళవారం, బుధవారం రెండు రోజులపాటు కొనసాగుతుందని, అర్హత కలిగిన డిగ్రీ, పీజీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉద్యోగ కల్పన సహాయ కేంద్రం సంచాలకులు డాక్టర్ జితేందర్, సంబంధిత సంస్థల అధికారులు, అధ్యాపకులు డాక్టర్ గిరిప్రసాద్ డాక్టర్ సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎరువుల విక్రయాల్లో పారదర్శకత పాటించాలి

### జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు

### కాటారంలో ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ

**కాటారం, డిసెంబర్ 30, ప్రభాతవార్త**



ఎరువుల విక్రయాల్లో పారదర్శకతను పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు అన్నారు మంగళవారం కాటారం మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయనతో పాటు మహాదేవపూర్ ఏడీఏ శ్రీపాల్ కలిసి కాటారం మండలంలోని వివిధ ఎరువుల డీలర్ అవుట్లెట్లను తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో భాగంగా డీలర్ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న యూరియా నిల్వలను ఫైవ్స్ యాప్ ద్వారా ధృవీకరించారు. స్టాక్ రిజిస్టర్లు, విక్రయ వివరాలు, బిల్లింగ్ ప్రక్రియలను పరిశీలించి, ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలను కచ్చితంగా పాటించాలని డీలర్లకు సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన మేరకు యూరియా సరఫరా నిరంతరం కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఎరువుల అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాటారం మండల వ్యవసాయ అధికారిణి పూర్ణిమ, సంబంధిత వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీ బాలా నగర వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి

**వరంగల్ సిటి డిసెంబర్30 ప్రభాతవార్త**



వరంగల్ బట్టలు బజార్ లోని శ్రీ బాలా నగర వేంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని శ్రీ వైకుంఠ ఏకాదశి సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దర్శనం చేసుకున్నారు. భక్తులకు ప్రసాదం పలువురు భక్తులు అందించారు.సాయంత్రం 400 గంటల నుండి శ్రీమద్ భగవద్గీత సామూహిక పారాయణం (18 అధ్యాయములు) చేశారని ఆలయ ఈ.ఓ. కిషన్ రావు, చైర్మన్ వరాశరం శ్రీనివాస చార్యులు తెలిపారు. కార్పొరేటర్ గందె కల్పన నవీన్ దేవాదాయ ధర్మాదాయ అసిస్టెంట్ కమిషనర్ సునీత,ఆలయము లోని సేవా సమితుల సభ్యులు,వివిధ శాఖల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రసవత్తరంగా ఈస్ట్జోన్ క్రికెట్ తెలంగాణ గోల్డ్కప్ పోటీలు

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 30 ప్రభాతవార్త :**

తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ హన్మకొండ జిల్లా, రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ హైదరాబాద్ వారి ఆదేశాలతో ఈస్ట్జోన్ క్రికెట్ తెలంగాణ గోల్డ్కప్ పోటీలు మంగళవారం కేయూ క్రికెట్ మైదానం హన్మకొండలో రసవత్తరంగా జరుగుతున్నాయి. మంగళవారం జరిగిన మ్యాచ్లో సూర్యాపేట, పెద్దపల్లి జట్లు తలపడగా టాస్గెలిచి మొదట సూర్యాపేట జట్టు బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 20ఓవర్లలో 92పరుగులకు ఆల్ అవుట్ అయ్యింది. తరువాత బ్యాటింగ్ చేసిన పెద్దపల్లి జట్టు నిర్ణీత ఆరు ఓవర్లలో ఒక్క వికెట్ నష్టపోయి తమ లక్ష్యాన్ని సాధించింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేయూ పోలీస్స్టేషన్ సీఐ రవికుమార్ హాజరై పోటీలు ప్రారంభించారు. కార్యక్రమంలో హన్మకొండ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డా. పెసరు విజయచందర్రెడ్డి, జనరల్ సెక్రటరీ తాళ్లపల్లి జయపాల్, వైస్ప్రెసిడెంట్ అలీముద్దీన్, సమి అక్మల్, దాసరి శ్రీనివాస్, శిష్టుదాస్, శశాంక్, మరింగంటి నవరసన్ పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ జిల్లా వ్యాప్తంగా వైకుంఠ ఏకాదశి వేడుకలను జిల్లాకేంద్రంతోపాటు అన్ని మండలాలు, గ్రామాల్లోని వేంకటేశ్వరస్వామి, విష్ణుదేవాలయాలు, చెన్నకేశవ ఆలయాలు, శ్రీకోదండరామాలయాలలో ప్రత్యేక అలంకరణలతోపాటు ప్రత్యేకపూజలు, అర్చనలు నిర్వహించి భక్తులు స్వామివారిని ఉత్తర ద్వారం వద్దనుంచి దర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. వైకుంఠ ఏకాదశి నాడు వైకుంఠ వాకిళ్లు తెరుచుకుని ఉంటాయని, వైష్ణవాలయాలలో గల ఉత్తర ద్వారా వద్ద భక్తులు తెల్లవారుజామునుంచే భగవంతుణ్ణి దర్శనం చేసుకుంటారు. జనగామ పట్టణంలోని బాణాపురంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో స్వామివారి దర్శనార్థం భక్తులు వేలసంఖ్యలో హాజరయ్యారు. ఈసందర్భంగా స్వామివారిని భక్తులు ఉత్తర ద్వారా దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అదేవిధంగా స్వామివారికి సాయంత్రం వేళ ఆలయ పండితులు సంపత్కుమార కృష్ణమాచార్య సిద్ధాంతి ఘనంగా కళ్యాణం నిర్వహించారు. అదేవిధంగా పట్టణంలోని పోలీస్‌స్టేషన్ వెనుకభాగంలోని శ్రీచెన్నకేశవస్వామి ఆలయంలో చెన్నకేశవస్వామికి ఆలయపూజారులు ప్రత్యేకపూజలు నిర్వహించగా, భక్తులు స్వామివారిని ఉత్తర ద్వారా దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. జనగామ మండలం యశ్వంతాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మితమైనటువంటి శ్రీ సీతా,లక్ష్మణా, భక్తాంజనేయ సమేత శ్రీకోదండ రామాలయంలో ముక్కోటి ఏకాదశి పురస్కరించుకుని ఆలయ ధర్మకర్త ఠాగూర్ కాళీ మహేశ్వరసింగ్ ఆధ్వర్యంలో దేవాలయంలో స్వామివారికి అభిషేకాలు, అలంకరణ, లక్షతులిసీ పుష్పార్చనలు, ఉత్తర ద్వారా దర్శనాలు అంగరంగ వైభవంగా ఆలయ పూజారి ప్రవీణ్ ఆచార్య నిర్వహించారు. అలాగే పాలకుర్తిలోని శ్రీసోమేశ్వరస్వామి వారి సన్నిధిలో భక్తులు స్వామిని దర్శించుకోగా, నర్మెట మండలకేంద్రంతోపాటు హనుమంతపురం, వెల్దండ, అమ్మాపురం, మచ్చుపాడులోని వెంకటేశ్వరస్వామి, వేణుగోపాల స్వామి, చెన్నకేశవస్వామి, రామాలయాలలో మహిళలు ఉత్సవ విగ్రహాలకు పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకొని మొక్కులు చెల్లించుకున్నారు.








## ఘనంగా ఎస్‌ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జనగామ టౌన్, డిసెంబరు 30 ప్రభాతవార్త :

విద్యార్థి పోరాటాల వేగుచుక్క ఎస్.ఎఫ్.ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లాకేంద్రంలోని నెహ్రూపార్క్ వద్ద జరిగింది. ఈ సందర్భంగా "స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం" అనే ఆశయాలతో ఉన్న పథకాన్ని జిల్లా అధ్యక్షుడు పొదల లవకుమార్ ప్రారంభించారు. అనంతరం జిల్లా కార్యదర్శి దాసగాని సుమ మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్



1970వ సంవత్సరంలో కేరళలోని త్రివేంద్ర నగరం లో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో అధ్యయనం పోరాటం అనే నినాదాలతో డిసెంబరు 30న 8మంది తో ఏర్పడి దేశంలోనే 30లక్షల సభ్యత్వంతో అతిపెద్ద విద్యార్థి సంఘంలా ఆవిర్భవించిందన్నారు. నేడు దేశంలో చదువుతున్నటువంటి విద్యార్థులందరికీ నాణ్యమైన శాస్త్రీయ ఉచిత విద్య ప్రతి ఒక్క విద్యార్థికి అందాలని ఎస్‌ఎఫ్ఐ పోరాడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికి కూడా విద్యాశాఖ మంత్రిని నియమించాలని, పెండింగ్‌లో ఉన్నటువంటి విడుదల చేయాలని సంక్షేమ హాస్టల్‌లో ఉన్న విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థుల పక్షాన ఎస్‌ఎఫ్ఐ ఎప్పుడు పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల రమేష్, భూక్యా యాకన్న, జిల్లా సహాయ కార్యదర్శి బొమ్మిశెట్టి ఆర్య, జిల్లా కమిటీ సభ్యులు భూక్య కృష్ణ, భాష పాక జగన్, స్నేహ, రమేష్, నాయకులు సాయి వెంకటేష్, సాత్విక్, నాగశ్రీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ముఖ్యమే..

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

జనగామ టౌన్, డిసెంబరు 30 ప్రభాతవార్త :

విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ముఖ్యమైనవని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలోని ధర్మకంచ మినీస్టేడియంలో జిల్లాస్థాయి పీఎంశ్రీ పాఠశాలల విద్యార్థుల క్రీడాపోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా




జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ రిజ్వాన్‌బాషా మాట్లాడుతూ పీఎంశ్రీ పాఠశాలలకి ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తుందని, వాటితో విద్యార్థులు లబ్ది పొందాలని, చదువుతోపాటు ఆటలు కూడా బాగా ఆడాలని, చదువు ఆటలు రెండు ముఖ్యమేనని తెలిపారు. ఇతర పాఠశాల విద్యార్థుల ఆటతీరుచూసి క్రీడల్లో మెలకువలు నేర్చుకునే అవకాశాలు చాలా ఉంటాయని, అలాంటి వాటిని గమనించి నేర్చుకోవాలని సూచించారు. అనంతరం క్రీడాజట్ల వద్దకివెళ్లి బాగా ఆడాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ఏడీ సత్యనారాయణ మూర్తి, సీఎంఓ నాగరాజు, ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ గొర్సింగ్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.





## ఫర్టిలైజర్ బుకింగ్‌యాప్ పనితీరు పరిశీలించిన కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

యూరియా బుకింగ్‌యాప్ రైతులకు సులభంగా, పారదర్శకంగా, అవసరానికి అనుగుణంగా యూరియా పంపిణీ చేయడంలో అత్యంత ఫలప్రదంగా నిలుస్తోందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. యూరియాయాప్ ద్వారా జరుగుతున్న అమ్మకాలను కలెక్టర్ మంగళవారం స్టేషన్‌ఘనపూర్ పీఏసీఎస్‌ని సందర్శించి ఫర్టిలైజర్ బుక్కింగ్ యాప్ పని తీరును స్వయంగా పరిశీలించారు. యాప్‌పైన రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. యాప్‌వల్ల యూరియా కొనుగోలు సులభమయ్యిందని, రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈయాప్ ద్వారా రైతులు తమకు సమీపంలోని ఏ అధికారిక ఎరువుల విక్రయకేంద్రం నుండైనా యూరియాను సులభంగా బుక్‌చేసుకునే సౌకర్యం కల్పించబడ ిందన్నారు. జిల్లాలో ప్రస్తుతం తగినంత యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళనకు లోనుకాకుండా యాప్ ద్వారా బుకింగ్ చేసుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఎరువుల డీలర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ, రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. పంటదశను బట్టి అవసరమైన సమయంలో మాత్రమే యూరియాను బుక్ చేసుకోవాలని, మొత్తంసీజన్ అవసరాన్ని ఒకేసారి బుక్ చేసుకోవడానికి తొందరపడవద్దన్నారు. రైతులకు స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని ఎరువుల విక్రయ కేంద్రాల్లో యూరియా సంచులు సరిపడినంతగా అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అలాగే డీలర్లకు సూచనలు జారీ చేస్తూ, యాప్ ద్వారా బుకింగ్ ఐడితో రైతు వచ్చిన వెంటనే ఎలాంటి ఆలస్యం చేయకుండా, తక్షణమే యూరియా విక్రయ ప్రక్రియను పూర్తిచేయాలని స్పష్టంచేశారు. బుకింగ్ ఉన్నప్పటికీ విక్రయంలో ఆలస్యం చేయడం లేదా పెండింగ్‌లో ఉంచడం అనుమతించబడదని హెచ్చరించారు. అదేవిధంగా రైతులు తాము సాగుచేస్తున్న పంటకుమాత్రమే, పంటదశను బట్టి అవసరమైన సమయంలోనే యూరియాను యాప్ ద్వారా బుక్ చేసుకోవాలని రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయఅధికారి అంబికా సోని పాల్గొన్నారు.



## యశ్వంతాపూర్‌లో కోదండరామాలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు

జనగామ కల్చరల్, డిసెంబరు 30 ప్రభాతవార్త :

జనగామ మండలం యశ్వంతాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మితమైనటువంటి శ్రీ సీతా,లక్ష్మణా, భక్తాంజనేయ సమేత శ్రీకోదండ రామాలయంలో ముక్కోటి ఏకాదశి పురస్కరించుకుని ఆలయ ధర్మకర్త ఠాగూర్ కాళీ మహేశ్వరసింగ్ ఆధ్వర్యంలో దేవాలయంలో స్వామివారికి అభిషేకాలు, అలంకరణ, లక్షతులిసీ పుష్పార్చనలు, ఉత్తర ద్వారా దర్శనాలు అంగరంగ వైభవంగా ఆలయ పూజారి ప్రవీణ్ ఆచార్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఠాగూర్ కాళీ మహేశ్వర సింగ్ కుటుబసభ్యులు, సందీప్ ఠాకూర్, గ్రామ సర్పంచ్ బొల్లా సంపత్ యాదవ్, మాజీ సర్పంచ్ ప్రవీణ్ కుమార్, నాగేందర్, సంపత్, బాల్నె నరేష్ గౌడ్, బన్నీ, దామెర రమేష్ గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు.



# ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

నర్సంపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త

పట్టణంలోని ద్వారకపేట గ్రామంలో శ్రీ వేణుగోపాల వెంకటేశ్వర, శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణము యందు ప్రధాన అర్చకులు ఆరుట్ల వెంకటాచార్యులు ఆలయ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ధనుర్మాస పూజా కార్యక్రమంలో మంగళవారం వైకుంఠ ఏకాదశి ముక్కోటి ఏకాదశిగా పర్వదినం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానార్చకులు ఆరుట్ల వెంకటాచారులు మాట్లాడుతూ ధనుర్మాస పూజలు డిసెంబర్ 16 మంగళవారం నుండి 14 జనవరి 2026 బుధవారం 30 రోజులుగా జరుగుతున్న పూజా కార్యక్రమాలలో భాగంగా తెల్లవారుజామున ఐదు గంటలకి దేవస్థాన వైకుంఠ నారాయణ



అలంకరణలో స్వామి ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేయగా హిందూ సనాత ధర్మాన్ని భారతీయ సంస్కృతి పద్ధతి పాటిస్తూ భక్తులు మహిళలు కుటుంబ సమేతంగా మంగళహారతులతో ఆలయం కిక్కిరిసిపోగా ఉత్తర ద్వార దర్శనం ఘనంగా చేసుకొని స్వామివారి పల్లకి గరుడ వాహన సేవ గ్రామంలో ఊరేగింపుగా దర్శనం చేస్తూ శ్రీ వేణుగోపాల వెంకటేశ్వర స్వామి సహస్రనామార్చన శ్రీ గోదా అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు తిరుప వై సేవ జై శ్రీమన్నారాయణ విష్ణు నామ స్తోత్రం చేయగా ప్రతి గడప గడప కుటుంబ సుఖ సంతోషాల, అభివృద్ధి ఆరోగ్యం పాడే పంట పశువు గోదా అభివృద్ధిలో ఆనందకరమైన గొప్ప ఆయుష్షు కలగాలని భక్తులకు వైకుంఠుడి ఆశీస్సులు కలగాలని కోరుతూ నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గంధం నరేందర్, కార్యదర్శి బూరుగు సాంబయ్య గౌడ్, ఉపాధ్యక్షులు గాండ్లోజు భాస్కరా చారి, కోశాధికారి మోతే నరేందర్ రెడ్డి, నంద్యాల సురేష్ రెడ్డి, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, గోపగాని వెంకటేశ్వర్లు, సట్ల సతీష్, గుండం కుమారస్వామి, వరంగంటి ప్రభాకర్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## ప్రమాణాలను పాటించి వస్తువులను విక్రయించాలి

నర్సంపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త



వస్తు క్రయ విక్రయాల్లో ప్రమాణాలను పాటించాలని జిల్లా ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్‌లు కృష్ణమూర్తి, మౌనికలు అన్నారు. మంగళవారం వినియోగదారుల సమాచార కేంద్రం కమిటీ ఆధ్వర్యంలో టెక్నీషియన్ నరేష్, నర్సంపేట మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్లు శ్యాంసుందర్, ఎన్విరాన్మెంటల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో కొన్ని హోటల్స్ ,బేకరీలు ,స్వీట్ హౌస్ లు, కిరాణా షాప్, జనరల్ స్టోర్ లు బిర్యాని సెంటర్లు లలో ఆహార నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారాలపై ఆకస్మిక తనిఖీలు చేసి తక్షణ జరిమానాలు, కేసులు పెట్టారు. నిబంధనలు ఉల్లంఘించిన యెడల లైసెన్స్ రద్దు చేయడమే గాక క్రిమినల్ కేసులు 3 సంవత్సరాల వరకు జైలు, 10 లక్షల రూపాయల వరకు తక్షణ జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వినియోదారుల సమాచార కేంద్రం అధ్యక్షులు గిరిగాని సుదర్శన్ గౌడ్, విజిలెన్స్ కమిటీ మెంబర్స్ నాగిల్లి సారంగం, మైస వసంత జిల్లా ఎస్సీ ఎస్టీ కన్వీనర్ బోయిన వెంకటస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకల్లో డీజే సౌండ్స్ నిషేధం

**-ఎస్ఐ వి గోవర్ధన్**

నల్లబెల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త




ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావర ణంలో జరుపుకోవాలని స్థానిక ఎస్సై వి గోవర్ధన్ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ముందుగా మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సర వేడుకల్లో డిజె సౌండ్ లు ఏర్పాటు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకల్లో డిజె సౌండ్ లు నిషేధమని ఆయన మండల ప్రజలకు సూచించారు. అధికంగా మద్యపానం సేవించి వాహనాలు నడిపిన సైతం కేసులు నమోదు చేస్తామన్నారు. ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటించి పోలీస్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు. నూతన సంవత్సర వేడుకల పేరుతో ఇతరులకు ఇబ్బంది కలిగించిన వారిపై సైతం చట్టరీత్యా చర్యలు తప్పమన్నారు. ప్రతి వ్యక్తి వారి కుటుంబ సభ్యుల సమక్షంలో ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని మండల ప్రజలను పోలీస్ శాఖ ద్వారా ఆయన కోరారు.

## రైతులకు ఎరువుల బుకింగ్ యాప్ పై అవగాహన సదస్సు

నర్సంపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త


రైతు వేదిక లక్నేపల్లి లో నర్సంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు దామోదర్ రెడ్డి అధ్వర్యంలో లక్నేపల్లి, రామవరం గ్రామ రైతులకు ఎరువుల బుకింగ్ యాప్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యవసాయ సహాయ సంచాలకులు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ఎరువుల బుకింగ్ యాప్ ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలో ఈ విధంగా నమోదు చేసుకోవాలో తెలియజేసారు. ఎరువుల బుకింగ్ యాప్ ద్వార రైతులకు యూరియా మండలంలో ఎక్కడ అందుబాటులో ఉందో తెలీస్తుంది. సామ్యానుకులంగా యూరియాను బుక్ చేసుకోని వదుకినే అవకాశం ఉంది అని తెలియజేసారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కృష్ణ కుమార్, సర్పంచులు ఈలోని రజిత, మరియూ అర్నం అనిత, ఉపసర్పంచులు, వ్యవసాయ విస్తరణ అధికారి సంధ్య, అశోక్ అబిద్ హుస్సియన్, వినయ్కర్. లక్నెపల్లి, రామవరం గ్రామ రైతులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్వవిద్యార్థుల సమ్మేళనం

నర్సంపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో1988-1990 లో ఇంటర్మీడియట్ ఎంపీసీ చదువుకున్న పూర్వ విద్యార్థులు 35 ఏళ్ల తర్వాత సమ్మేళనం నిర్వహించుకున్నారు. నర్సంపేట పట్టణ కేంద్రంలో మంగళవారం పూర్వ విద్యార్థులు కలుసుకొని వారి ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఇంటర్మీడియట్ ఎంపీసీలో 40 మంది ఉండగా 25 మంది వరకు సమ్మేళనంలో పాల్గొని వారి యోగక్షేమాలను గుర్తు చేసుకున్నారు. 35 ఏళ్ల క్రితం ఇంటర్మీడియట్ చదువుకొని నేడు వివిధ రంగాలలో స్థిరపడారు. వివిధ వృత్తులలో ఉద్యోగాలలో సాఫ్ట్వేర్ రంగంలో, ఉపాధ్యాయులుగా ఉన్నప్పటికీ సమ్మేళనానికి రావడం విశేషంగా మిగిలింది. కొంతమంది ఇతర దేశాలలో ఉండిపోయినప్పటికీ ఈ సమ్మేళనంలో పాల్గొనడానికి యుఎస్ఏ, బెంగుళూర్ హైదరాబాదు, లాంటి ప్రాంతాల నుంచి వచ్చి కలుసు కలుసుకున్నారు. ఈ సమ్మేళనానికి యూఎస్ లో ఉంటున్న గురిజాలకు చెందిన పి. నర్సింహారెడ్డి, బెంగళూరులో ఉంటున్న ఎస్. రాము, హైదరాబాదులో నివసిస్తున్న పవన్ కుమార్ వాసుదేవ్, రాజ మోహన్ రెడ్డి హాజరయ్యారు. సమ్మేళనంలో పాల్గొని వారి కుటుంబ యోగక్షేమాలతో పాటు నిజ జీవితంలో వెనుకబడిన వారి గురించి ఆర్థిక సాయం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ సమ్మేళనంలో సిసిఎఫ్ ధారావత్ బీమా నాయక్, ఎన్నారై పి నరసింహ రెడ్డి. సాఫ్ట్వేర్ రాము లతోపాటు ఎస్.కె సర్దార్ పవన్ కుమార్ ఎన్ మల్లయ్య దార్ల రవీందర్ డి రవికుమార్ తడుక యాదగిరి వాసుదేవ్ శ్రీశైలం అశోక్ కమలాకర్ వేణుగోపాల్, దాసరి శ్రీనివాస్ ఈదునూరి మధు, సారంగపాణి, బిక్షపతి లు ఉన్నారు.



# నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శూన్యం

**-తెచ్చిన నిధులను వెనక్కి పంపిన ఘనత కాంగ్రెస్‌దే**

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

నర్సంపేట. డిసెంబర్ 30, ప్రభాతవార్త

నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శూన్యమని బిఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన నిధులు సద్వినియోగం చేసుకోక పోవడం వల్లనే కాంగ్రెస్ పార్టీ అపజయం పాలు అయిందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సంపేట డివిజన్లో అభివృద్ధి శూన్యమని, బిఆర్ఎస్ ప్రభుత్వం వందల కోట్లు నిధులు తీసుకొస్తే వాటిని పూర్తిగా నిలిపివేశారన్నారు. స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అభివృద్ధి చేయకనే సర్పంచ్‌లు ఓడిపోయారన్నారు. టెండరు ద్వారా కాంట్రాక్ట్ పట్టి.. డబ్బులు సంపాదించడం తప్ప



నియోజకవర్గం అభివృద్ధి మాత్రం చేయలేదన్నారు. అధికారపార్టీ కాంగ్రెస్ నాయకుల దందాలు అరాచకాలు, పెరిగాయన్నారు. ఆరుగ్యారంటిలతో ఇందిరమ్మ ఇండ్లతో ప్రజలను మోసం చేశారన్నారు. నర్సంపేట డివిజన్‌లో బిఆర్ఎస్ పార్టీ వారే మేజర్ గ్రామ పంచాయతీలలో సర్పంచ్లు ఎక్కువ వచ్చాయన్నారు. ఎంత ఖర్చు పెట్టిన ముఖ్యమంత్రి సభ ద్వారా ప్రచారం నర్సంపేటలో చేసిన కాంగ్రెస్ సర్పంచులు గెలవలేదన్నారు. కాంగ్రెస్ నాయకులు భూదందాలు మొరం, దందాలు, సెటిల్మెంట్ చేసుడు తప్ప నర్సంపేటలో అభివృద్ధి శూన్యమన్నారు. ఈ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, నాయకులుక రాయిడి రవీందర్‌రెడ్డి, నల్ల మనోహర్‌రెడ్డి, నామాల సత్యనారాయణ, ప్రకాష్‌రావు, లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, గోనె యువరాజు, మండల శ్రీనివాస్, మచ్చిక నర్సయ్యగౌడ్, శివరాత్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కోటి భీమా కార్మిక కుటుంబాలకు ధీమా

**భూపాలపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త**

సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా అమలు జరుపుతున్న కోటి రూపాయల ప్రమాద బీమా పథకం ఈ రోజు దేశానికి ఆదర్శప్రాయం అయిందని భూపాలపల్లి ఏరియా జియంఏనుగు రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదం లో మృతిచెందిన భూపాలపల్లి ఏరియాకు కు చెందిన పూదరి. ఓంకార్ కేటీకే 5 గని ఉద్యోగి సతీమణి (సౌజన్య) గారికి కోటి రూపాయల ప్రమాధ బీమా చెక్కును మంగళవారం రోజున జియం కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్ నందు జియం ముఖ్య అతిధిగా హాజరై అందించారు. జియం మాట్లాడుతూ ...... పూదరి. ఓంకార్ ఫిబ్రవరి 16న మంచిర్యాల లో జరిగిన ప్రమాదం లో మరణించారని, మృతి చెందిన సింగరేణి ఉద్యోగికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో కార్పోరేట్ శాలరీ అకౌంట్ ఉందని, ఈ నేపథ్యంలో పూదరి. ఓంకార్ కుటుంబానికి



కోటి రూపాయల బీమా వర్తించిందన్నారు. దేశంలో ఏ ఇతర రాష్ట్రాలు, ప్రభుత్వ సంస్థల్లో లేని విధంగా సింగరేణి సంస్థ తొలిసారిగా బ్యాంకుల వారితో మాట్లాడి గరిష్టంగా కోటి 25 లక్షల రూపాయల ప్రమాద బీమా పథకాన్ని అమలు జరపడం జరిగిందని, దీనివల్ల ప్రమాద బాధిత మృతుల కుటుంబీకులకు ఆర్థికంగా గట్టి భరోసా లభిస్తోందన్నారు. సింగరేణిలో అమలు జరుగుతున్న ఈ ప్రమాదమే పథకాన్ని అసోం, ఉత్తర ప్రదేశ్ తదితర రాష్ట్రాలతో పాటు కోల్ ఇండియాలో కూడా అమలులోకి తీసుకువచ్చారన్నారు. బీమా రంగంలో విప్లవాత్మక పథకానికి మన రాష్ట్ర ప్రభుత్వ చొరవ సింగరేణి ముందడుగే కారణమన్నారు. ఉద్యోగులు ఎప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలని సంస్థ ఎప్పుడూ ఆశిస్తుందని అయితే అనుకోని ప్రమాదాల వల్ల ఉద్యోగం మృతి చెందితే ఒక్కసారిగా ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో, బ్యాంకులో వారితో మాట్లాడి శాలరీ అకౌంటు ఉన్న ప్రతి ఒక్కరికి ప్రమాద బీమా సౌకర్యాన్ని అమలు జరపడం జరిగిందన్నారు. కాంట్రాక్టు కార్మికులకు కూడా సుమారు 40 లక్షల రూపాయల వరకు ప్రమాద బీమా పథకాన్ని అమలు జరుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమం లో పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ క్రాంతికుమార్, ఎస్‌బిఐ బ్యాంక్ అధికారులు, మాజీ ఉద్యోగి కుటుంబ సభ్యులు, సంక్షేమ అధికారి సందీప్, సింగరేణి అదికారులు పాల్గొన్నారు.

## ఎలేటి రామయ్య పల్లి సర్పంచ్ దంపతులకు ఘన సన్మానం

**చిట్యాల, డిసెంబర్ 30 ప్రభాతవార్త:**



మండలంలోని ఏలేటి రామయ్య పల్లి గ్రామ సర్పంచిగా ఎన్నికైన కొడారి అశోక్ దంపతులను అతని బాల్యమిత్రులు మంగళవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. అలాగే చిట్యాల గ్రామ ఉపసర్పంచ్ గా ఎన్నికైన బుర్ర వెంకటేష్ గౌడ్ ను సైతం శాలువాలతో ఘనంగా సన్మానించారు.



199899 బ్యాచ్ కి చెందిన , రామచంద్రపురం గ్రామ ఉపసర్పంచ్ సిరిపురం నర్సింగం లను శాలువాలతో ఘనంగా సన్మానించి, వారి స్నేహ భావాన్ని వ్యక్తం చేశారు. తమ బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు భవిష్యత్తులో రాజకీయంగా ఎదగాలని సహచరులు ఆకాంక్షి ంచారు. పూర్వ విద్యార్థులు తాటిపల్లి శ్రీనివాస్, బాలవేణి రాంబాబు, తూముల విజేందర్, ఈగ శ్రీధర్ బాబు, కోడెల అశోక్, గోల్కొండ మొగిలి, సాదా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సర్పంచ్ లకు సన్మానం చేసిన వేముల మహేందర్

**మొగుళ్లపల్లి, డిసెంబర్30, ప్రభాత వార్త:**



మండలంలోని ఇటీవల వేములపల్లి గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన ఆరెల్లి రమేష్ గౌడ్, కాసులపాడు గ్రామ సర్పంచ్ కురుమ ఐలయ్యలను బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బిసిలు అధికసంఖ్యలో

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

**భూపాలపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త**



వైకుంఠ ఏకాదశి సందర్భంగా భూపాలపల్లి మంజూరు నగర్ లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం లో మరియు చిట్యాల మండలం లోని నైన్పాక గ్రామంలోని నాపాక సర్వతోభద్ర స్వామి దేవాలయాన్ని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, టిఆర్ఎస్ అధ్యక్షురాలు జ్యోతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో భక్తులు వేల సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన సర్పంచ్ వానరాశి మోనిక అంజి

**రేగొండ డిసెంబర్ 30 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కుటుంబ సభ్యులను సర్పంచ్ మోనిక అంజి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. మండల కేంద్రానికి చెందిన జిల్లా రైతు నాయకుడు పత్తి బుచ్చిరెడ్డి తల్లి మల్లక్క మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి 2వేలు, గీత కార్మిక కుటుంబానికి చెందిన తాళ్లపల్లి వసంత గుండెపోటుతో మరణించడంతో రెండు వేలు, సాధన పెల్లి ప్రవీణ్ మరణించడంతో వారు ఆ నిరుపేద కుటుంబానికి ధైర్యం చెబుతూ వాళ్ళ కుటుంబాన్ని ఓదార్చి మానవ దృక్పథంతో రూ. 3 వేలురూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఎండి రాయసాహెబ్ అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులకు రూ. 2 వేలు ఆర్థిక సాయం చేశారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య, వార్డు సభ్యులు దోపతి రాజు, కాంగ్రెస్ నాయకులు సామల సురేందర్ రెడ్డి, ఎడ్ల శీను, కందుకూరి కృష్ణమాచారి, మాడగాని సురేష్, పున్నం ప్రవీణ్, మేకల శివ, ఏంజల బిక్షపతి, వెంగల లక్ష్మణ్, గుంటోజ్ చారి, దూడం హరీష్, కూరాకుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



**జయశంకర్ వార్త**

**భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు**

## భూపాల్‌పల్లి ఎస్టీ లైజన్ ఆఫీసర్ గా మోహన్ నియామకం

**భూపాలపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త**



భూపాలపల్లి సింగరేణి ఎస్టి లైజన్ ఆఫీసరుగా భూక్యా మోహన్ కునియామక పత్రాన్ని భూపాల్ పల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి చేతులమీదుగా అందుకున్నారు .ఎస్టీ లైజన్ ఆఫీసర్ గా నియామకమైన భూక్య మోహన్ సీనియర్ అండర్ మేనేజర్ మాట్లాడుతూ కార్పొరేట్ జీఎం పర్సనల్ గారు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని, ఈ నియామక పత్రాన్ని భూపాలపల్లి ఏరియాలో జీఎం కార్యాలయం లో. ఏనుగు రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా సోమవారం రోజున నియామక పత్రం అందుకోవడం జరిగింది. అలాగే నాకు సహకరించిన గిరిజన సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం సెంటర్ కమిటీ మరియు కార్పొరేట్ జీఎం పర్సనల్ ప్రత్యేక ధన్యవాదాలు. తెలిపారు. అలాగే నాకు ఎస్టీ లైజన్ ఆఫీసర్ గా నియమితమైనందుకు గిరిజనులసంక్షేమం కోసం ముందుంటానని యాజమాన్యంతో మాట్లాడి సమస్యలు పరిష్కారం చేస్తానని గిరిజనులకు రావాల్సిన రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం చట్ట ప్రకారం అమలాయేటట్టుగా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా భాగంగా ఎస్టీ లైసెన్స్ ఆఫీసర్గా ఎన్నికైన భూక్య మోహన్ కు సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం భూపాల్ పల్లి బ్రాంచ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏరియా సెక్రటరీ హేమనే హేమా నాయక్, ప్రెసిడెంట్ గణేష్,వైస్ ప్రెసిడెంట్ సికిందర్ సింగ్, రూపసింగ్, దేవా నాయక్, ఆర్గనైజషన్ సెక్రటరీ రాములు,రవి కుమార్ ఆర్గనైజషన్ సెక్రటరీ లకావత్ శ్రీనివాస్, బానోత్ కుమార్, శోభన్, రామన్న, శంకర్, బలరాం, రమేష్, వీరన్న,శ్రీను, రాము, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పర్సనల్ మేనేజర్ కు సన్మానం

**భూపాలపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త**

భూపాలపల్లికి కొత్తగా బాధ్యతలు చేపట్టిన చల్ల శ్యాంసుందర్ పర్సనల్ మేనేజర్ కు సింగరేణి గిరిజన ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ఆధ్వరంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా భూక్యామోహన్ ఎస్టి లైసెన్ ఆఫీసర్, భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి హేమ నాయక్ సికిందర్ సింగ్ మాట్లాడుతూ గిరిజనుల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని కోరగా శ్యాంసుందర్ పర్సనల్ మేనేజర్ సానుకూలంగా స్పందించారు. అలాగే గిరిజన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో ముందు ఉంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో భాగంగా బ్రాంచ్ సెక్రటరీ హేమ నాయక్, వైస్ ప్రెసిడెంట్ సికిందర్ సింగ్, ఆర్గనైజషన్ సెక్రటరీ రాములు,ఆర్గనైజషన్ సెక్రటరీ లకావత్ శ్రీనివాస్,రవి,కుమార్, శోభన్, బలరాం, రమేష్, శ్రీను, ఇస్తరి, శంకర్, వీరన్న,రాము, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉల్లిసాగు లాభదాయకం

మహబూబాబాద్ అగ్రికల్చర్,డిసెంబర్30,ప్రభాతవార్త:



ఉల్లిసాగు ఎంతో లాభదాయకమని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి జీనుగు మరియన్న అన్నారు. మంగళవారం మండలంలోని మహబూబాబాద్, కురవి, సీరోలు, డోర్నకల్, నెల్లికుదురు తదితర మండలాల్లో రైతులు ఉల్లిసాగు చేపట్టి ఎకరానికి యాభైవేలకు పైగా ఆదాయం పొందుతున్నారని అన్నారు. రైతులు మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలను సాగుచేయాలని సూచించారు. ఉల్లి, వెల్లుల్లి, ధనియాలు, పుదీన, మునగ, మల్బారి తదితర మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలను సాగుచేయాలన్నారు. నిత్యం రోగనిరోధక శక్తికి, ఆరోగ్యంగా ఉండటానికి పోషకాలు అందించే పండ్లతోటలు మామిడి, జామ, నిమ్మ, అరటి, బొప్పాయి, సీతాఫలం, పనస, నేరేడు, అవకాడో, ఫ్యాషన్ ఫ్రూట్, గాక్, కూరగాయాలు, ఆకుకూరలు, మునగ, వెదురు తదితర పంటలను సాగుచేయాలని తద్వారా ఏకరానికి లక్ష నికర ఆదాయం పొందాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ప్రతి రైతు పొలం గట్లమీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్‌పామ్, పండ్లతోటలలో అంతర పంటలుగా డాబాల మీదు, ఇంటి ముంగిట రోజువారి కూరగాయాల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రో ట్రేలో నారు పెంపకం, ఎత్తుమడులు, మల్చింగ్, బిందుసేద్యం, ఫర్టిగేషన్, వేపపిండి, ఆముదం పిండి వాడకం, సిఫారసు చేసిన ఎరువుల వాడటం, పందిరిపై కూరగాయాల సాగు, ట్రెల్లిస్ మెథడ్‌లో టమాటా సాగు తదితర పద్ధతులను పాటించాలన్నారు.

## భక్తులతో కిక్కిరిసిన కోదండరామాలయం

బయ్యారం,డిసెంబర్10,ప్రభాతవార్త:



మండలకేంద్రంలోని శ్రీకోదండరామాలయంలో మంగళవారం ముక్కోటి ఏకాదశి వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభమైయ్యాయి. అర్ధరాత్రి 2.35గంటలకు మూల విరట్టుకు ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శనాచార్యులు ఏకాంతంగా కైంకర్యాలను నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా మండలకేంద్రంలోని రామాలయంలో భక్తులు గోవిందనామ స్మరణతో ఆలయ ప్రాంగాణం మారుమ్రోగింది. ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం వైకుంఠ ద్వారాలను అర్చకులు సుదర్శనాచార్యులు తెరిచారు. ఉదయం 5.30గంటల నుండి ఉత్తర ద్వార దర్శనంలో స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. స్వామివారిని పువ్వులతో ప్రత్యేకంగా అలంకరించారు. వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తర ద్వారం ద్వారా స్వామివారి దర్శనం చేసుకోవడం అత్యంత పుణ్యఫలం అని, మోక్షం లభిస్తుందని తెలిపారు. భక్తుల రద్దికి అనుగుణంగా ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ చైర్మన్ గాదె కృష్ణారెడ్డి, సెక్రటరీ కొల్లా వెంకటేశ్వర రావు, పెద్దినేని వెంకటేశ్వరరావు, బేబి, వై.ఎస్ రెడ్డి, మాధవరావు, రామకృష్ణ, తిరుపతిరావు, వెంకటనారాయణ, నర్సయ్య, మల్లేష్, సుమన్, నిర్మలరెడ్డి, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బిజెపి నాయకుల పరామర్శ

గార్ల,డిసెంబర్30,ప్రభాతవార్త:

గార్ల మండలానికి చెందిన యువతులు భావన, మేఘనలు అమెరికాలో మృతిచెందడం బాధాకరం అని బిజెపి జిల్లా మహిళా నాయకురాలు గుండెబోయిన నాగమణి అన్నారు. మంగళవారం బాధిత కుటుంబాలైన పుల్లంఖండం నాగేశ్వర రావు, ముల్కనూర్ వాస్తవ్యులు కోటేశ్వరరావు కుటుంబాలను పరామర్శించి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇట్టి విషయంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండిసంజయ్‌కి చరవాణి ద్వారా సమాచారం అందించి మృతుల కుటుంబాలకు కేంద్రప్రభుత్వం నుండి అందాల్సిన సహాయ సహకారాలు అందించాలని కోరారు.

**-సిపిఐ ఆధ్వర్యంలో పరామర్శ:** అమెరికాలో మృతిచెందిన వారి కుటుంబాలను గార్లలో మంగళవారం సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట కట్టెబోయిన శ్రీనివాస్, వెంకన్న, కృష్ణమూర్తి, శరుపుద్దిన్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

గార్ల,డిసెంబర్30,ప్రభాతవార్త:



మండలంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల ప్రజలు వేకువజామునే తలంటు స్నానాలు ఆచరించి వివిధ ఆలయాల్లో ఉత్తర ద్వార స్వామివారి అమ్మవారలను దర్శించుకొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. భక్తులతో ఆలయాలన్ని కిక్కిరిసిపోయాయి. స్థానిక శ్రీ లక్ష్మీసమేత లక్ష్మీనారాయణ స్వామి, మర్రిగూడెం శ్రీ వేట వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో ఆలయ అర్చకులు రామాయణం అచ్యుతాచార్యులు, నంగునూరు ప్రవీణ్ కుమార్‌శర్మ, కాండూరి లక్ష్మీనారాయణ చార్యులు, రామాయణం రామాచార్యులు విష్ణుమూర్తులకు మంత్రోత్స రణాలతో మంగళ స్నానాలు జరిపించి పట్టువస్త్రాలు సమర్పించి పూలతో అలంకరించారు. స్థానిక శ్రీభూ, నీల గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు రామాయణం అచ్చుతాచార్యులు వేదమంత్రోచ్ఛరణలతో స్వామి, అమ్మవార్లకు తెల్లవారుజామున 3.30 గంటలకు సుప్రభాత సేవ, ఆరాధన, తిరుప్పావై, సేవాకాలం భక్తులచే సామూహిక సహస్రనామార్చన పాశుర విన్నపం జరిపించారు. ఉదయం 5గంటల నుండి ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో అర్చకులు లక్ష్మీనారాయణచార్యులు స్వామివారికి అమ్మవారికి అభిషేకాలు జరిపించి భక్తులు పెంటేల నర్సింహరావు స్వప్న దంపతులు పట్టువస్త్రాల సమర్పించగా పుల్లఖండం వేణుగోపాల్ కవిత దంపతులు, గడ్డిపాటి శివకృష్ణ మాధవి దంపతులు గజపుష్పమాలలు సమర్పించగా మంత్రోచ్ఛరణాలతో పూజా మండపంలోకి వేయించేశారు. కందునూరి ఉపేందర్ అరుణ దంపతులు స్వామివారికి బోగం సమర్పించి పులిహోర ప్రసాదాన్ని అందించారు. జక్కుల పాండురంగారావు భక్తజనం మండలి ఆధ్వర్యంలో ఆలయాల్లో విష్ణు సహస్రనామ స్తోత్రపారాయణ స్వామి అమ్మవార్లకు భక్తికి సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో రెండవ వార్డు సభ్యులు సాయికుమార్, పాండు, స్వాతి, శ్రీనివాస్, ఉమా, దుర్గాప్రసాద్ దంపతులు, వెంకన్న దంపతులు, భారతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## పెయిడ్ హాలిడేస్ బిల్లు అందజేయాలి

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్30,ప్రభాతవార్త:



విద్యుత్ ఉద్యోగుల ఆర్టినేన్స్ సమస్యలు, అధిక పనిభారం 2024-25 సంవత్సరానికి రావాల్సిన పెయిడ్ హాలిడేస్ బిల్లు విడుదల చేయాలని టిపిఏఈ జెఏసి ఆధ్వర్యంలో విద్యుత్‌శాఖ డివిజనల్ ఇంజనీర్ కు ఐఎన్‌టియుసి 327 యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, రవిశేఖర్‌లకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ది భాస్కర్, జిల్లోజు అశోక్, మసూద్ పాషా, దయాకర్, శ్రీకాంత్, మహేష్, మురళి, శ్రీను, ఆర్టినేన్స్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపిన కల్పనసునిల్ నాయక్

బయ్యారం,డిసెంబర్30,ప్రభాతవార్త:



వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం మండల ప్రజలకు బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు కల్పనసునిల్‌నాయక్ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీమహావిష్ణువు సహిత దేవతలకు అత్యంత ప్రీతిపాత్రమైన వైకుంఠ ఏకాదశి సందర్భంగా మండల ప్రజలకు శుభం జరుగాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ పర్వదినం రోజున భక్తులు స్వామివారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకోవడంతో సకల పుణ్యాలు లభిస్తాయని తెలిపారు.

## పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షునిగా మహేష్‌కుమార్

గార్ల,డిసెంబర్30,ప్రభాతవార్త:



పిడిఎస్‌యు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షునిగా ఎం. మహేష్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ విద్య సాధనకై పోరాడుతామన్నారు. జార్జిరెడ్డి, శ్రీపాద శ్రీహరి, కోలా శంకర్, విద్యార్థి అమరవీరుల త్యాగాల స్ఫూర్తిగా కొనసాగుతానని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రప్రభుత్వం తీసుకొస్తున్న జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తన ఎన్నికకు సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపి మాజీ ఎమ్మెల్యే సెంగార్ విడుదలను వ్యతిరేకించాలి

-పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఊకె పద్మ

బయ్యారం,డిసెంబర్30,ప్రభాతవార్త:

ఉత్తరప్రదేశ్‌లోని ఉన్నావ్‌లో 2017లో మైనర్ బాలికను కిడ్నాప్ చేసి అత్యాచారం చేసిన ఘటనలో బిజెపి మాజీ ఎమ్మెల్యే కుల్దీప్‌సింగ్‌ను విడుదల చేయడం సిగ్గుచేటని పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఊకె పద్మ అన్నారు. మంగళవారం మండలంలోని పెత్తాళ్లగడ్డలో జిల్లా నాయకురాలు బొల్లం సోమక్క అధ్యక్షతన జరిగిన మహిళా సదస్సులో ఆమె మాట్లాడుతూ మైనర్ బాలిక కేసు విచారణ సందర్భంగా అధికార యంత్రాంగం మొత్తం ఎమ్మెల్యేకు మద్దతుగా నిలబడ్డారని, న్యాయం కోసం వెళ్లిన బాధితురాలి తండ్రిని పోలీస్ కస్టడీలో హత్యచేశారని ఆమె పేర్కొన్నారు. ఈ ఘటనకు వ్యతిరేకంగా దేశవ్యాప్త నిరసనలు జరుగగా ట్రయల్ కోర్టు సెంగార్‌ను దోషిగా పరిగణిస్తూ యావజీవ కారాగార శిక్ష విధించగా దీనిపై ఢిల్లీ హైకోర్టుకు అప్పీల్ వేయగా విచారణ ముగిసేంతవరకు శిక్ష నిలిపివేస్తూ బెయిల్ ఇచ్చిందని తద్వారా బాలిక కుటుంబానికి రక్షణ లేకుండా పోతుందని వాపోయారు. ఇలాంటి తీర్పులు మహిళలపై అత్యాచారాలకు పాల్పడే నేరస్థులకు ప్రోత్సహిస్తాయన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు అండగా నిలబడాలన్నారు. ఈ సమావేశంలో వెంకటమ్మ, సాయమ్మ, రత్న, ఉపేంద్ర, విజయ, లక్ష్మి, సమ్మక్క, భారతమ్మ, సుజాత, ఉపేంద్ర, శోభ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాభివృద్దే లక్ష్యంగా అధికారులను కలిసిన నూతన సర్పంచ్

**రఘునాథపల్లి, డిసెంబరు 30 ప్రభాతవార్త :**
రఘునాథపల్లి మండలంలోని కోడూరు గ్రామానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ గోడిశాల లలితా–సోమయ్య గ్రామాభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా చేసుకుని ఉపసర్పంచ్, వార్డు సభ్యులతో కలిసి ఎంపీడీవో శ్రీనివాసులు,



తహసీల్దార్ ఫణికిషోర్, ఎస్ఐ నరేష్ యాదవ్‌లను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న తాగునీరు, రోడ్లు, పారిశుధ్యం తదితర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన సూచనలు, సలహాలు అందించాలని కోరుతూ, తమ గ్రామానికి పూర్తిసహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి అధికారులు సానుకూలంగా స్పందించారని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చాగంటి యాదగిరి, వార్డు సభ్యులు దాసరిలక్ష్మి, భాషపాక మధు, దుబ్బాక స్వాతి–అజిత్, గౌడ వీరేష్, చిట్యాల స్వామి, టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గోరిగే అంజయ్య, గోడిశాల హరీష్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలు

**పర్వతగిరి, డిసెంబర్ 30, ప్రభాతవార్త**
పర్వతగిరి మండలం అన్నారం పల్లవి మోడల్ స్కూల్‌లో రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పోటీలు మంగళవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. క్రీడలకు ముఖ్య అతిధిగా స్థానిక ఎమ్ఈఓ అల్లంధాసు బిక్షపతి సర్పంచ్ గాడిపెల్లి మహేందర్ హాజరై అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం. శ్రీనివాసులు, కార్యదర్శి సిఎచ్ ఐలయ్య లతో కలిసి ప్రారరంభించారు. అనంతరం వారు క్రీడాకారులను ఉద్దేశించి ఉత్తేజిత పూరిత మాటలు మాట్లాడారు. మొదట క్రీడా పోటీలను క్రీడవందనంతో లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం పల్లవి పాఠశాల చైర్మన్ రాచకొండ అశోక చారి మాట్లాడుతూ క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన క్రీడాంశాల్లో సులభంగా పథకాలు సాధించే అంశాలను ఎంచుకొని పోటీ ప్రపంచంలో రాణించాలని ఆయన క్రీడాకారులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం కల్పిస్తున్న స్పోర్ట్స్ కోటాని వినియోగించుకునేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు క్రీడాకారులను ప్రోత్సహించాలన్నారు. రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి మాట్లాడుతూ షూటింగ్ బాల్ క్రీడకు విశేషంగా అభివృద్ధి కోసం కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. షూటింగ్ బాల్ క్రీడ పోటీలకు వసతి ఏర్పాటు చేస్తున్న పల్లవి విద్యా సంస్థకు కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో వెంకటస్వామీ, రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, కల్లెడ పిఎసిఎస్ మాజీ చైర్మన్ మోటపోతుల మనోజ్ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షులు గొల్లపెల్లి సంతోష్ కుమార్ స్థానిక నాయకులు, విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన సంవత్సరం ముఖ్యం కాదు ప్రాణం ముఖ్యం -ఎస్ఐ వంశీకృష్ణ

**సంగెం, డిసెంబర్ 30, ప్రభాతవార్త**
నూతన సంవత్సర వేడుకలు ముఖ్యం కాదని ప్రాణం ముఖ్యమని సంగెం మండల ఎస్సై వంశీకృష్ణ అన్నారు. పిఎస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఐ వంశీకృష్ణ మాట్లాడుతూ నూతన సంవత్సరాలు వాస్తు పోతూ ఉంటాయని, ఇలాంటి వేడుకల్లో ప్రజలు ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకోవడం ప్రతి సంవత్సరం ఒక ఆనవాయితీగా వస్తుందని ఇందులో యువత ప్రతి కొత్త సంవత్సరంలో ఇది ఒక గొప్ప మహోన్నతమైన పండుగగా దీనిని ఒక




ఎంజాయ్మెంట్ గా తీసుకొని, మద్యం సేవించి రోడ్ల పై గుంపులుగా గుమి కూడి కేక్ కట్ చేయడం, విచ్చలవిడిగా మద్యం సేవిస్తూ త్రిబుల్ రైడింగ్ చేయడం, అత్యంత వేగంగా బైకులపై కేరింతలు కొడుతూ అధిక శబ్దాలతో వక్రీకరణ ప్రదర్శించడం, అతిగా ప్రవర్తించి తమ ప్రాణాలను తీసుకోవద్దని ఆయన తెలిపారు. ఇలాంటి పాత సంవత్సరాలు పోతుంటాయి, కొత్త సంవత్సరాలు వస్తూనే ఉంటాయి ఈ కాలచక్రంలో ఇవన్నీ సహజమే అని దీనిని బూచి చూపుకొని అతిగా ప్రవర్తించి రోడ్లపై బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి గుంపులు గుంపులుగా రోడ్లను బ్లాక్ చేయడము చట్ట విరుద్ధమని ఆయన అన్నారు. వేడుకలను ఎవరి ఇండ్లలో వారే ప్రశాంతంగా జరుపుకోవాలని ఎవరైనా రోడ్లపై వేడుకలు గావించినట్లయితే వారిపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తామని, వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. అన్ని గ్రామాల్లో పోలీస్ పెట్రోలింగ్ ఉంటుందని యువత వాహనాలు నడపవద్దని గ్రామాల్లో ఉన్న సిసి ఫుటేజీని ఓపెన్ చేసి అతిగా ప్రవర్తిస్తారో అట్టి వారిని గుర్తుపట్టి వారి వాహనాలను స్వాధీనం చేసుకుని చట్ట ప్రకారంగా కేసులు నమోదు చేస్తామని అన్నారు. మీ ఆనందానికి మరి ఒకరి ప్రాణాలు బలి కాకూడదని వేడుకలను క్రమశిక్షణతో జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పని స్థలాలను పరిశీలించిన ఐ ఎన్ టి యు సి నాయకులు

**భూపాలపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త**
భూపాలపల్లి ఏరియా కేటీకే 8 గనిని ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ సెక్రటరీలు బొడ్డు అశోక్, షేక్ హుస్సేన్ తదితరులు పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్, ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ ఆదేశానుసారం అండర్ గ్రౌండ్ మైన్ లోకి దిగి పని ప్రదేశాలను సందర్శించడమైనది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కింది సమస్యల పైన కేటీకే8 మేనేజర్ తో వారు చర్చించడం జరిగింది. రక్షణతో కూడిన ఉత్పత్తికై సింగరేణియుల కుటంబాల పరిరక్షణకై సుచనలను, సలహాలను స్వీకరించి నేషనల్ సేఫ్టీ గైడెలెన్స్ ప్రకారం చట్టబద్ధమైన రక్షణతో కూడిన ఉత్పత్తికి యాజమాన్యం కృషి చేయాలని కోరారు. కేటీకేఓ సి పి 3ప్రాజెక్ట్ మెయిన్ ఎంట్రన్స్ నుండి మేనేజర్ ఆఫీస్ వెళ్ళే రోడ్ మార్గం లో డస్ట్ ని కంట్రోల్ చెయ్యడానికి వాటర్ స్ప్రింక్లర్ ని ఏర్పాటు చెయ్యాలి అని కోరడం జరిగింది. కేటీకే8 ఇంక్లైన్ 3 సిమ్ డిస్ట్రిక్ట్ లో 21 లెవెల్ ట్రావెలింగ్ రోడ్ వెంట విద్యుత్ దీపాలను ఏర్పాటు చెయ్యాలి అని కోరారు. త్రీ స్నీ నందు కన్వేయర్ బెల్ట్ ద్వారా బొగ్గు రవాణా జరిపే ఏర్పాటు చెయ్యాలి అని కోరడం జరిగింది. కేటీకే8 ఇంక్లైన్ 3సిమ్ నార్త్ డిస్ట్రిక్ట్ దూరంగా ఉండటం వల్లన లెవెల్ మాన్ రైడింగ్ ఏర్పాటు చెయ్యాలి అని కోరడం జరిగింది, తద్వారా కార్మికులకు నడక శ్రమ తగ్గుతుంది. కార్మికుల సమస్యల గురించి గని మేనేజర్ కు వివరించిగా మేనేజర్ సమస్యల పరిష్కారం కొరకు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమం లో జోగ బుచ్చయ్య , పశునుటి రాజేందర్ , బ్రాంచ్ నాయకులు కె. శంకర్, పిట్ సెక్రటరీ సంఘం శ్రీనివాస్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ సురేష్ టెంపుల్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, రాజయ్య , వినోద్ కుమార్, రమేష్, ప్రదీప్ రెడ్డి, కంకణాల శ్రీనివాస్ పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణి : సర్పంచ్ యాసం సంధ్య రమేష్

**నెల్లికుదురు,డిసెంబర్ 30,ప్రభాతవార్త**
మండలంలోని నైనాల గ్రామంలో లబ్ధిదారులకు, గ్రామ ఉపసర్పంచ్ పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్ తో కలిసి కళ్యాణ లక్ష్మి ౖ చెక్కులు పంపిణి చేసినట్లు గ్రామ సర్పంచ్ యాసం సంధ్య రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా



విలేకరులతో మాట్లాడుతూ...కళ్యాణ లక్ష్మి ౖ చెక్కులు పంపిణి చేసిన లబ్ధిదారుల్లో ఆకుల రజిత, శివంగుల నాగమణి, దాసరి పద్మ, ఆకుల రాజమ్మలకు అందచేశా మన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు యాసం వెంకటేశ్వర్లు, ఆకుల వెంకటేష్, బొడ్డు విజయకుమార్, ఏర్పుల శృతి సరేష్, సీనియర్ నాయకులు చిర్ర శ్రీనివాస్, మాజీ ఎస్ఎంసి చైర్మన్ ఆవుల సాయిమల్లు, పంచాయతీ కార్యదర్శి అశోక్, జీపీవో మురళి, కారోబార్ యకాలు, గ్రామపంచాయతీ సిబ్బంది వెంకటమ్మ, మురళి పాల్గొన్నారు.

## మూఢనమ్మకాల నిర్మూలనలో... ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కీలకం

**నెల్లికుదురు, డిసెంబర్ 30, ప్రభాత వా**
మ్తూఢనమ్మకాల నిర్మూలనలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కీలకమనిఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం చిన్న గూడూరు మండలం గుండ్రాతిమడుగు గ్రామంలో మహబూబాబాద్ బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం 6వ రోజు ముఖ్యఅతిథిగా హాజరై మాటా ్లడుతూ....ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సమాజంలో ఏర్పడిన మూఢనమ్మకాలపై అవగాహన కలిగి ప్రజల్లో చైతన్యాన్ని తీసుకురావాలని అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు చాలామంది మూఢనమ్మకాల విషయంలో నమ్మి, మోసపోతున్నారని అలాంటి



ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని అన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సామాజిక రుగ్మతల పై అవగాహన పెంచుకొని వాటిని నిర్మూలించడానికి కృషి చేయాలని అన్నారు. అలాగే డ్రగ్స్ మరియు సెల్ ఫోన్ లకు బానిస కావద్దని తెలిపారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సేవా భావంతో మెలిగి సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్. సురేందర్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## విద్యుత్ దీపాల వెలుగులోబయ్యారం.

**బయ్యారం,ప్రభాత వార్త,డిసెంబర్ 30.**
బయ్యారం మేజర్ గ్రామపంచాయతీకి కొత్తగా సర్పంచ్ గా ఎన్నికైన గుగులోత్ శాంతి, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో వీధి దీపాలు ఏర్పాటు ముమ్మరంగా చేస్తున్నారు. దీంతో మండల కేంద్రంలో విద్యుత్ కాంతులతో వెలుగుతున్నాయి. కొత్త సంవత్సరం, సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలో వీధి దీపాలు ఏర్పాటు చేస్తున్నామని సర్పంచ్ శాంతి అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతికి పాలక వర్గాలు లేక ప్రజలు అనేక నెలలుగా ఇబ్బందులు పడ్డారు.. ఇకనుండి గ్రామంలోని అన్ని విధులలో ఎల్ఈడి విద్యుత్తు లైట్స్ ఏర్పాటు చేస్తున్నామన్నామని, అలాగే గ్రామస్తులకు త్రాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. రాత్రి వేళల్లో గ్రామంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వీధులలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలోవార్డు సభ్యులు ఎట్టి సరీత, శీలం సరోజన, ములకూరి వీరారెడ్డి, నాయిని శ్రీనివాస్ రెడ్డి, పెద్దినేని వెంకటేశ్వరరావు, ఆకునూరి సూర్యనారాయణ, కత్తి రాధాకృష్ణ, తాటి జనార్ధన్, రామగిరి వెంకటేశ్వర్లు, బీరెడ్డి శ్రీనివాస్, తాటికొండ మణిపాల్, పందిరి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.




## ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి సందడి

*గూడూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త*

ముక్కోటి ఏకాదశి సందర్భంగా మంగళవారం స్థానిక దేవాలయాల్లో భక్తుల రద్దీ కనిపించింది. స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం కొరకు భక్తులు బారులు తీరారు. వైష్ణవ సాంప్రదాయాన్ని పాటించే భక్తులు అతి పవిత్రంగా భావించే ధనుర్మాసంలో (మార్గశిరం) వచ్చే వైకుంఠ ఏకాదశి నాడు శ్రీమన్నారాయణుడి దర్శించుకొని పూజలు చేయడాన్ని ఆచరిస్తారు. వైష్ణవాలయాలతో పాటు ఆరోజు అన్ని దేవాలయాల్లో దేవతమూర్తుల దర్శనాన్ని భక్తులకు ఉత్తర ద్వారం ద్వారా కల్పిస్తారు. ముక్కోటి ఏకాదశిగా కూడా చెప్పుకునే వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం గూడూరులోని శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆలయానికి ఆరోజు వేకువజాము నుండే తరలివచ్చిన భక్తులు లక్ష్మీ సమేత శ్రీమన్నారాయణుడిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకున్నారు. ఇందుకొరకు ఆలయ అర్చకులు వేణుగోపాలా చార్యులు ఆధ్వర్యంలో దేవతామూర్తులను భక్తుల దర్శనం కొరకు సిద్ధం చేసి ఉంచారు. ఆలయ కమిటీ చైర్మన్ ఏపూరు శ్యాంసుందర్‌రెడ్డి, శ్రావణ్‌కుమార్‌రెడ్డి సోదరులతో పాటు సర్పంచ్ సునీతకొమ్మాలునాయక్, ఉపసర్పంచ్ చంటి స్వామి సహా పలువురు ప్రముఖులు లక్ష్మీనారాయణ స్వామిని ఉత్తర ద్వార ప్రవేశం ద్వారా దర్శించుకున్నారు. పెద్ద సంఖ్యలో పట్టణానికి చెందిన భక్తులు సకుటుంబంగా ఆలయానికి వెళ్లి స్వామి దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అదే విధంగా సనాతన శివాలయంలో కూడా శివపార్వతులను ఉత్తర ద్వారం ద్వారా భక్తులు దర్శించుకున్నారుజ



## గ్రామాల వారీగా యూరియా పంపిణికి ఏర్పాట్లు

*గూడూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త*

యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడకుండా గ్రామాల్లోనే నేరుగా యూరియా పంపిణికి చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, తహసిల్దార్ నాగభవానిలు వెల్లడించారు. యూరియా పొందేందుకు ప్రభుత్వం రూపొందించిన యాప్ వినియోగంపై అవగాహన కలిగించేందుకు మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతి కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. యాప్ వినియోగంలో కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నందున రైతుల సౌకర్యం దృష్ట్యా గ్రామాల వారీగా యూరియా పంపిణికి నిర్ణయించినట్లు తెలిపారు. పంపిణికి ఒకరోజు ముందు ఆయా గ్రామాల రైతులకు సమాచారం అందజేస్తామని, యూరియా సక్రమ పంపిణికి పంచాయతి కార్యదర్శులు సహకరించాలని కోరారు. మండల వ్యవసాయాధికారి మాలిక్ మాట్లాడుతూ ప్రస్తుతం గూడూరు మండలంలో 150 టన్నుల యూరియా పంపిణికి సిద్ధంగా ఉందని అన్నారు. యాప్ అందుబాటులోకి వచ్చే వరకు నేరుగా యూరియా పంపిణికి చర్యలు తీసుకుంటున్నందువల్ల రైతులు సొసైటీల వద్ద, రైతు వేదికల వద్ద గుమి కూడి ఇబ్బందులు పడవద్దన్నారు. పంపిణి ప్రక్రియకు రైతులందరు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ సత్యనారాయణ, ఎఇఓలు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా యాప్ పని చేయని కారణంగా యూరియా పంపిణికి బ్రేక్ పడడంతో గూడూరు పిఎసిఎస్ ప్రాంగణానికి చేరుకున్న రైతులు అధికారులతో వాగ్వివాదానికి దిగారు. దీంతో అక్కడికి చేరుకున్న సిఐ సూర్యప్రకాష్, ఎస్ఐ గిరిధర్‌రెడ్డిలు రైతులతో మాట్లాడి వారిని శాంత పరచి అక్కడి నుండి పంపించారు. అదేరోజు సాయంత్రం సిఐ ఛాంబర్‌లో వ్యవసాయాధికారులతో సమావేశం ఏర్పాటు చేసిన సిఐ గ్రామాలలో యూరియా పంపిణికి పలు సూచనలు చేసారు.



## నిరంతర పారిశుద్ధ చర్యలు చేపట్టాలి

*గూడూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త*

గ్రామంలో పారిశుద్ధ నిర్వహణకు నిరంతరం పారిశుధ్య పనులు చేపట్టేందుకు పాలకవర్గం కృషి చేయాలని మహబూబాబాద్ డివిజనల్ పంచాయతి అధికారి స్వరూప కోరారు. మండలంలోని వెంగంపేట గ్రామాన్ని మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గంతో మాట్లాడి పలు సూచనలు చేసారు. సర్పంచ్ గుగులోతు జవహర్, ఉపసర్పంచ్ కట్ట విష్ణు, పంచాయతి కార్యదర్శి స్వరూపతో కలిసి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా పల్లెప్రకృతి వనాన్ని డిఎల్‌పిఓ సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. ఆంజనేయస్వామి ఆలయంలో జరుగుతున్న పనులను కూడా పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతి కార్యాలయంలో పాలకవర్గ సభ్యులతో డిఎల్‌పిఓ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ఉత్సాహంగా పని చేయాలని, అందుకు అధికారుల సహాయసహకారాలు కూడా ఉంటాయని అన్నారు. పారిశుద్యం, మంచినీటి సరఫరా, వీధిదీపాలు, రోడ్ల నిర్వహణ, ప్రజారోగ్యంపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలన్నారు.



## సర్పంచ్‌ను సన్మానించిన ఆలయ కమిటి

*గూడూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త*

గూడూరు మేజర్ పంచాయతి సర్పంచ్‌గా భాధ్యతలు చేపట్టిన
ఎా ం క ు డ ో త ు
సునితాకొమ్మాలునాయక్‌ను స్థానిక లక్ష్మీనారాయణస్వామి ఆలయ కమిటి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయానికి దైవదర్శనం కొరకు విచ్చేసిన సర్పంచ్ దంపతులను ఆలయ కమిటి చైర్మన్ ఏపూరు శ్యాంసుందర్‌రెడ్డి, శ్రావణ్‌కుమార్‌రెడ్డి సోదరులు మిగతా కమిటీ ప్రతినిధులతో కలిసి అభినందనలు తెలిపారు. కండువాలు కప్పి సన్మానించడంతో పాటు లక్ష్మీనారాయణస్వామి చిత్రపటాన్ని బహుకరించారు. ఆలయ అభివృద్ధికి తమవంతు సహాయసహకారాలు నిరంతరం అందజేస్తామని ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, టౌన్ అధ్యక్షుడు రాసమల్ల యాకయ్య, ఎఎంసి వైస్‌చైర్మన్ నరేష్‌రెడ్డి, డీలర్ పొన్నం వెంకన్నతో పాటు సేవాసమితి ప్రతినిధులు మేర్గు నరేష్, చిక్కుల నరేష్, బల్సుకూరు సంపత్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన సంవత్సర వేడుకలకు డిజెలు కట్

*గూడూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త*

నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి ఈనెల 31, జనవరి 1న డిజెల వినియోగానికి అనుమతి లేదని గూడూరు సిఐ సూర్యప్రకాష్ స్పష్టం చేసారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరు కూడా వ్యవహరించవద్దన్నారు. మద్యం సేవించిన వాహనాలు నడపవద్దని, ఈ రెండు రోజులు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రోడ్లపై బాణాసంచా పేల్చవద్దని, మద్యం మత్తులో అసభ్య ప్రవర్తనకు పాల్పడేవారిని సహించేదిలేదని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసు హెల్ప్ నంబర్లు ఉపయోగించాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారమివ్వాలని కోరారు.



## జరిమానాలపై పునసమీక్షా చేయాలి

*పర్వతగిరి, డిసెంబర్ 30, ప్రభాతవార్త*

ఈజీఎస్ పనులపై నిర్వహించిన సామాజిక తనిఖీలలో ఈజీఎస్ సిబ్బంది పైన ఆడిటర్‌లు, డీఆర్‌పీలు విధించిన జురిమానాలపై పునఃసమీక్ష చేసిన తరువాతనే వాటిని అమలు చేయాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ పర్వతరిగి మండల ఇన్చార్జి గారె జయరాజ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు డిఆర్డిఓ పీడీ కి ఎన్‌హెచ్‌ఆర్‌సీ తరుపున
వె ం వె ఖ రా ం డ ం
అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రాజకీయ కక్షల నేపథ్యంలో కొందరు వ్యక్తులు మాట్లాడిన మాటలను పరిగణలోకి తీసుకొని టెక్నికల్ అంశాలను సాకుగా చూపి జరిమానా విధించినట్లుగా తమ దృష్టికి వచ్చిందని సంబంధిత ఈజీఎస్ సిబ్బంది అభ్యర్థనల మేరకు వాటిని తప్పనిసరిగా పున సమీక్షించాలని కోరారు. క్షేత్ర స్థాయిలో విచారణ అనంతరం మాత్రమే జరిమానాలు నిర్ధారించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వివిధ గ్రామాల్లో జరిగిన గ్రామసభలలో ఈజీఎస్ సిబ్బంది పైన గాని పంచాయతీ కార్యదం ్శుల పైన గాని కొందరు దురుసుగా మాట్లాడిన ఘటనలపై సంబంధిత ఉద్యోగుల ఫిర్యాదుల మేరకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. సమస్యలపై ప్రశ్నిస్తున్నామనే కారణంతో కొందరు ఉద్యోగులపై నోటికి వచ్చినట్లుగా మాట్లాడడం సరికాదని అన్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకొని ఉద్యోగుల గౌరవాన్ని కాపాడాలని కోరారు.




## విద్యార్థులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

*పర్వతగిరి, డిసెంబర్ 30, ప్రభాతవార్త*

విద్యార్థులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ రెడ్డి అన్నారు. మంగళవారం ఎంపీపీఎస్ పర్వతగిరి పాఠశాలలో తిథి భోజన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని అదే పాఠశాలలో పనిచేస్తున్న సుభాషిని మేడం విద్యార్థులకు అరటి పండ్లను అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వలన విద్యార్థులలో పోషక విలువలు పెరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏపీపీసీ చైర్మన్ జ్యోతి , ఉపాధ్యాయులు లలితాదేవి, రామస్వామి, నవీన్ కుమార్, ప్రసాద్, కిషన్ మరియు ఆఫీస్ సబార్డినేట్ వంశీ పాల్గొన్నారు.



# హాస్టల్ వార్డెన్ సస్పెండ్

**వరుస కథనాలతో స్పందించిన కలెక్టర్**

**సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ**

**పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు**

**భూపాలపల్లి, డిసెంబర్30, ప్రభాతవార్త**

విద్యార్థిని విచక్షణ రహితంగా చితకబాదిన వార్డెన్ భవానీ ని సస్పెండ్ చేస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ఉత్తర్వులు జారీ చేశారు. వార్డెన్ భవానీపై భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయింది. విద్యార్థినఇ హాస్టల్ వార్డెన్ కొట్టినట్లు, గుర్తు తెలియని వ్యక్తి హాస్టల్‌లో ప్రవేశించినట్లు ఇచ్చిన లిఖిత పూర్వక పిర్యాదుతో విచారణ చేపట్టినట్లు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ డి నరేష్‌కుమార్ తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో ఉంటున్న విద్యార్థులను గత కొంత కాలంగా వసతి గృహం వార్డెన్ ఆర్ భవానీ విచక్షణ రహితంగా కొట్టడం, అసభ్య పదజాలంతో తిట్టడం జరుగుతున్నది. ఇదిలా ఉండగా ఇటీవల డిగ్రీ చదువుతున్న ఓ విద్యార్థిని తోటి విద్యార్థులు చూస్తుండగానే కర్రతో విచక్షణ రహితంగా చితకబాదటం జరిగింది. ఈ విషయం బయటకు పొక్కటంతో పలు చానల్స్, పత్రికల్లో కథనాలను ప్రచురించాయి. ఈ విషయంలో స్పందించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ జిల్లా సంక్షేమాధికారి మల్లీశ్వరీని విచారణ అధికారిగా నియమించి సత్వరమే విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. సోమవారం మధ్యాహ్నం విచారణ చేపట్టిన జిల్లా సంక్షేమాధికారి మల్లీశ్వరీ విద్యార్థులతో సమగ్ర విచారణ నిర్వహించిన అనంతరం కలెక్టర్‌కు నివేదిక సమర్పించారు. విచారణలో విద్యార్థిని ఆకారణంగా చితకబాదినట్లు తెలటంతో ఉపేక్షించని కలెక్టర్ హాస్టల్ వార్డెన్ భవానీని సోమవారం సస్పెండ్ చేశారు. వరుస కథనాలు రావటంతో పాటు జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకుపోయిన పలు విద్యార్థి సంఘాలు, తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులకు హాస్టల్ విద్యార్థినీలు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా గత కొద్ది రోజుల క్రితం మత మార్పిడి కోసం కొంత మంది హాస్టల్ విద్యార్థిలను పట్టణంలోని ఎల్‌బినగర్‌లోని ఓ ఇంటికి తీసుకుపోయిన



విషయం తెలిసిందే. అట్టి సమయంలో ఇదే హాస్టల్‌కు చెందిన విద్యార్థులు ఉండటం గమనార్హం. హాస్టల్ నిర్వహణ చేసే ఉద్యోగులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరించటం జరుగుతుందనే విషయం పలు సంఘటనలు రుజువు చేస్తున్నాయి. విద్యార్థినీలు ఉంటున్న హాస్టల్స్ విషయంలో సమగ్ర విచారణ జరిపితే అక్కడ జరిగే సంఘటనలు బయట పడే అవకాశాలు ఉన్నాయి.

**హాస్టల్ వార్డెన్‌పై కేసు నమోదు :** భూపాలపల్లి జిల్లా పరిధిలోని మహిళల హాస్టల్‌లో కొన్ని రోజుల నుండి జరిగిన సంఘటనలకు సంభందించి, మంగళవారం జిల్లా సంక్షేమాధికారి ఇచ్చిన లిఖిత పూర్వక పిర్యాదు మేరకు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ డి నరేష్‌కుమార్ తెలిపారు. హాస్టల్ విద్యార్థిని గాయపరచినట్లు, హాస్టల్‌లోకి గుర్తు తెలియని వ్యక్తి ప్రవేశించినట్లుగా ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

## యూరియా కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

**బయ్యారం,డిసెంబర్30,ప్రభాతవార్త:**

బయ్యారం మండల వ్యాప్తంగా యాసంగి సీజన్‌లో పంటసాగు చేసే రైతులకు ఎరువులు సక్రమంగా అందేవిధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మంగళవారం బయ్యారం మండలకేంద్రంలోని ఆగ్రో ఫెర్టిలైజర్ సెంటర్, సొసైటి, కొత్తపేటలోని రైతువేధికలో ఎరువులు, యూరియా స్టాక్ వివరాలను సంబందిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఏఏ పంటలు వేశారు వాటికి కావాల్సిన ఎరువుల వివరాలను ముందుగానే గ్రహించి ఆరికి అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి కాంటాలు నిర్వహించిన బస్తాలను నిల్వ ఉండకుండా వెంటనే మిల్లులకు తరలించాలని కొనుగోలు నిర్వహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజు, తహశీల్దారు నాగరాజు, ఏఈవోలు ఫయాజ్, నాగరాజు, సొసైటి సీఈవో, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## యూరియా కోసం అర్ధరాత్రి పోరాటం

**-ఒక్క యూరియా బస్తాకోసం పసిపిల్లలతో పడిగాపులు**

**-రైతుల పట్ల ఇదేనా రాష్ట్ర ప్రభుత్వ పాలన?**

**నెక్కొండ,డిసెంబర్ 30,ప్రభాతవార్త**



నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద రైతుల కష్టాలు కన్నీటిపాలయ్యాయి. పంటలకు ప్రాణమైన యూరియా కోసం వృద్ధులు, మహిళలు, పసిపిల్లలతో సహా రైతులు మధ్యరాత్రి నుంచే మంచు కురిసే చలిలో క్యూ లైన్లలో నిలబడి పడిగాపులు కాస్తున్నారు.రైతుల పాలిట యూరియా బస్తా ఇప్పుడు ఒక కలగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎముకలు గడ్డకట్టించే చలిలో గంటల తరబడి క్యూ లైన్లలో నిలబడాల్సి వస్తోందని, కొందరు రైతులు పసిపిల్లలను వెంటబెట్టుకొని ఎదురుచూడడం రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ పాలన వైఫల్యానికి ప్రత్యక్ష నిదర్శనంగా మారిందని ఆరోపించారు.ఒకవైపు చలి తీవ్రత, మరోవైపు యూరియా బస్తాల కోసం నానా అవస్థలు ఇదే నేడు రైతుల జీవన వాస్తవంగా మారిందని రైతులు వాపోయారు. పొలాల్లో పంటలను కాపాడుకోవాల్సిన రైతులు, ఎరువుల కోసం క్యూ లైన్లలో నిలబడి అశ్రువులు మింగాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.గత ప్రభుత్వ కాలంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా యూరియా బస్తాలు సకాలంలో సరఫరా అయ్యేవి. ఇప్పుడు ఒక్క బస్తాకోసం ఈ స్థాయి అవమానం ఎదుర్కోవాల్సి వస్తోంది అంటూ రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పంట కాలంలో కనీస అవసరమైన ఎరువులు కూడా సరఫరా చేయలేని పరిస్థితి నెలకొనడం రైతు పాలనపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధినే ప్రశ్నిస్తోందని స్థానికులు వ్యాఖ్యానించారు. రైతులు పొలాల్లో పంటల కోసం పోరాడుతుంటే, ప్రభుత్వం మాత్రం అసమర్థతతో చేతులు దులుపుకుంటోందా? అనే ప్రశ్న ప్రజల్లో బలంగా వినిపిస్తోంది. రైతు సంక్షేమం అని సభల్లో, ప్రకటనల్లో గొప్పగా చెప్పుకునే పాలకులు, యూరియా వంటి మౌలిక అవసరాన్ని కూడా సక్రమంగా నిర్వహించలేకపోతే ఈ పాలన రైతుకు ఏం మేలు చేస్తుందనే సందేహం గ్రామ గ్రామానా వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించియూరియా సరఫరాను వెంటనే సరిచేయాలని రైతులు అర్ధరాత్రి క్యూ లైన్లలో నిలబడే దుస్థితికి ముగింపు పలకాలని పంట కాలంలో ఎరువుల కొరత లేకుండా స్పష్టమైన చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

**ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

జిల్లావ్యాప్తంగా నేడు 31 డిసెంబర్ రాత్రి, నూతన సంవత్సరం సందర్భంగా నిర్వహించుకునే వేడుకలను శాంతియుతంగా, నిబంధనలకు లోబడి జరుపుకోవాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ప్రజలకు సూచించారు. ఇతరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బాధ్యతాయుతంగా వేడుకలు నిర్వహించాలని ఒక ప్రకటనలో తెలిపారు.నూతన సంవత్సర వేడుకల సందర్భంగా శాంతి-భద్రతలకు భంగం కలగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్ని మండలకేంద్రాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, స్పీడ్ రేసింగ్, ట్రిపుల్ రైడింగ్ వంటి చర్యలు చట్టవిరుద్ధమని, వీటిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడిపితే, వారిపై మాత్రమే కాకుండా వారి తల్లిదండ్రులపై కూడా కేసులు నమోదు చేయబడతాయని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలకు అనుమతులు లేవని స్పష్టం చేశారు. పోలీస్ అనుమతులు లేకుండా ర్యాలీలు, సభలు, సమావేశాలు, ఈవెంట్లు, బహిరంగ కార్యక్రమాలు నిర్వహించరాదని, జిల్లావ్యాప్తంగా పోలీస్ యాక్ట్ అమల్లో ఉందని గుర్తు చేశారు. ప్రైవేట్ ఈవెంట్లు నిర్వహించదలచిన వారు తప్పనిసరిగా పోలీస్,



ఎక్సైజ్ శాఖల అనుమతులు పొందాలని సూచించారు. రోడ్లపై కేక్ కటింగ్‌లు చేయడం, టపాకాయలు వెలిగించడం, బైక్ రేసింగ్‌లు నిర్వహించడం చట్టప్రకారం నేరమని తెలిపారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఇళ్ల వద్ద లేదా ఇతర ప్రదేశాల్లో స్పీకర్లు, సౌండ్ బాక్సులు, మైక్ సిస్టమ్‌లు ఏర్పాటు చేయాలంటే పోలీస్ అనుమతులు తప్పనిసరి అని స్పష్టం చేశారు. జిల్లాలోని ప్రతి మండల పరిధిలో ఒకే నిబంధనలు అమల్లో ఉంటాయని తెలిపారు.యువత నిబంధనలను పాటిస్తూ, బాధ్యతాయుతంగా నూతన సంవత్సర వేడుకలను జరుపుకుని, పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.

# భవిష్యత్ మీ చేతుల్లోనే..!

**- జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలి..**

**నిబంధనలు పాటించాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



ప్రాణాలు అతి ముఖ్యమైనవని, రోడ్ భద్రత నియమాలను పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు.స్థానిక ఎస్ఎంఆర్ గార్డెన్‌లో మంగళవారం రోడ్ భద్రత, ప్రమాద నివారణల పైన ఆర్‌టీఏ మెంబెర్ అభిగౌడ్ ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ భౌగోళికంగా జిల్లాలో నేషనల్ హైవే, ప్రధాన రహదారులు ఎక్కువ విస్తీర్ణంతో ఉన్నాయని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండ పాటించాలన్నారు.మితిమీరిన వేగంతో ప్రమాదంబారిన పడ్డ వ్యక్తివల్ల వారి కుటుంబ సభ్యులు ఆర్థికంగా, మానసికంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవాలిసి వస్తుందన్నారు.రోడ్ భద్రత నియమాలు తప్పనిసరి అని, నిర్లక్ష్యం చేయకూడదని, ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలని తెలిసి ఉండాలని, వాటిని అందరూ పాటించాలన్నారు. లైసెన్స్, ఇన్సూరెన్స్‌ను తప్పకుండ కలిగి ఉండాలని, హెల్మెట్‌ని ధరించాలన్నారు. సెల్ మాట్లాడుకుంటూ, మద్యం సేవించి డ్రైవింగ్ చేయొద్దని అలాగే మితిమీరిన వేగంతో వాహనాలని నడపవద్దని కలెక్టర్ సూచించారు. ఎవరైనా డ్రగ్స్ తీసుకుంటున్నట్టు గమనిస్తే వెంటనే తమకు సమాచారం ఇస్తే వారికి 10వేల రూపాయల రివార్డ్ ఇస్తామన్నారు. డీసీపీ రాజమహేంద్ర నాయక్, జిల్లా రవాణాశాఖ అధికారి శ్రీనివాస్‌గౌడ్, వివిధ కళాశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులను చెల్లించని ప్రభుత్వం

నెక్కొండ, డిసెంబర్ 30, ప్రభాతవార్త



పెండింగ్ బిల్లులు చెల్లించలేని ప్రభుత్వానికి పాలించే అర్హత ఉందా అని మాజీ ఎంపిపి గటిక అజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై నేరుగా సవాలు విసిరారు. 2019 నుండి గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు ఇప్పటికీ బిల్లులు విడుదల కాకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి పరాకాష్టగా అజయ్ కుమార్ పేర్కొన్నారు. పల్లె ప్రగతి నుంచి మన ఊరు మనబడి వరకు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు, రైతు వేదికలు, పారిశుద్ధ్య వాహనాలు అన్నీ అప్పులు తెచ్చి పూర్తిచేసిన పనులేనని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో రూ 12 లక్షల నుంచి రూ 30 లక్షల వరకు, మొత్తం మండలంలో రూ 4 కోట్లకు పైగా బిల్లులు పెండింగ్‌లో ఉండటం అధికార యంత్రాంగం వైఫల్యానికి ప్రత్యక్ష సాక్ష్యమని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మాదాసు అనంత లక్ష్మి, రవి, ఆలకుంట్ల సురేందర్, గాడుదుల కుమార్, బానోతు స్వరూప రవి, లింగాల విజయ వెంకన్న, కొర్లపాటి శైలజ ప్రభాకర్, ఆంగోత్ భీమ్లా, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలికను తల్లిదండ్రులకు అప్పగింత

నెక్కొండ, డిసెంబర్ 30, ప్రభాతవార్త



తప్పిపోయిన బాలికను వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు నెక్కొండ ఎస్ఐ మహేందర్ అన్నారు. వివరాల్లోకి వెళితే నెక్కొండ అంగడిలో బీహార్ కు చెందిన రిజ్వాన్ అతని పాప అతని చెల్లెలు తీసుకువచ్చి సంతలో పాప తప్పిపోయినది, వెంటనే తప్పిపోయిన పాపని కందిక చెన్నకేశవులు సమాచారం ఇవ్వగా వెంటనే అక్కడికి చేరుకొని ఆ పాపను వారి తల్లిదండ్రుల ఆచూకీ తెలుసుకొని వారిని పిలిపించి వారికి అప్పగించినట్లు పేర్కొన్నారు.

## గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలి

చెన్నారావుపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త

ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నూతన పాలకవర్గం సభ్యులంతా గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని మండలంలోని కాల్ నాయక్ తండా గ్రామ సర్పంచ్ లావుడ్య తిరుపతి అన్నారు. గ్రామపంచాయతీ తొలి సాధారణ గ్రామ సమావేశం మంగళవారం నిర్వహించారు. ముందుగా గ్రామంలో నెలకొన్న పలు సమస్యలపై చర్చించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతులు కల్పించడమే ఎంత ముఖ్యమన్నారు. వీధి దీపాల ఏర్పాటు సైడ్ కాలువల నిర్మాణం పారిశుద్ధ్య నిర్మూలన అంతర్గత రోడ్ల నిర్మాణం వంటి అంశాల పైన తీర్మానాలు ఆమోదించారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి గొడిశాలవికాస్ గౌడ్, ఉప సర్పంచ లావుడ్య స్వామి, వార్డు సభ్యులు మాలోతు వసంత, గూగులోత్ శ్రీలత, గుగులోతు రవి, ఆంగోత్ రజిత, భూక్య మౌనిక, భానోత్ వీరు, గుగులోతుస్వామి తదితరులు పాల్గొన్నారు.




## ఖాదర్‌పేటలో పౌర హక్కుల దినోత్సవం

చెన్నారావుపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త



మండలంలోని ఖాదర్ పేట గ్రామంలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. స్థానిక దళిత కాలనీలో ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో పాల్గొన్న డిప్యూటీ తాసిల్దార్ గూడూరు రజిని మాట్లాడుతూ గ్రామాల్లోని దళితులను చిన్నచూపు చూడవద్దన్నారు. గ్రామాలలో ఉన్న దళితులను మిగతా కులాలకు చెందిన వారు అంటరాని వారిగా చూడవద్దన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు సమానమేనని ఒకవేళ చిన్న చూపు చూసినట్లయితే వెంటనే సమాచారం అందించాలన్నారు. . అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే అంటరానితనం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచ్ గూడ సంధ్య మహేందర్, సిహెచ్ఓ భద్రయ్య, ఏపీఓ అరుణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధ, టెక్నికల్ అసిస్టెంట్ ప్రసాద్, అదనపు గిర్దావర్ మమత, పంచాయతీ కార్యదర్శి రమేష్, గ్రామపంచాయతీ సిబ్బంది, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం సహాయం

నల్లబెల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన పత్తి సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మృతి మృతి చెందడంతో ఆ కుటుంబానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారము స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు క్వింటా బియ్యాన్ని సహాయం చేశారు. అనంతరం ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఉప సర్పంచ్ గుమ్మడి వేణు. పార్టీ సీనియర్ నాయకులు కొత్తపెల్లి కోటిలింగాచారి. నాగెల్లి ప్రకాష్. పరికి కోర్నేల్. నాగవెల్లి శ్రీనివాస్. భరత్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బికాజిపల్లి గ్రామ సర్పంచ్ కు ఘనంగా సన్మానం

దుగ్గొండి, డిసెంబర్ 30, ప్రభాతవార్త



మండలంలోని బికాజిపల్లి గ్రామ సర్పంచ్ బండారి రమేష్ ను బుధవారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో మంత్రి శ్రీహరి ఆధ్వర్యంలో ముదిరాజ్ లు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పశువర్ధక శాఖ, క్రీడా శాఖ క్రీడాకారుల శాఖ, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి వాకాటి శ్రీహరి, మండలి డిప్యూటీ వైస్ ఛైర్మన్ బండా ప్రకాష్, మాజీ ఎంపీ ఈటెల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్, రాష్ట్ర ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, ముదిరాజ్ కార్పొరేషన్ ఛైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్, మేప రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్, బండారి ప్రకాష్, మీ ఇద్దరినీ చిలకలపల్లి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మల్రెపెల్లి మల్లన్న బోనాల జాతరకు ముమ్మర ఏర్పాట్లు

### ప్రతాపగిరి సర్పంచ్ ఊర వెంకటేశ్వరరావు

కాటారం, డిసెంబర్ 30, ప్రభతవార్త



కాటారం మండలంలోని ప్రతాపగిరి గ్రామపంచాయతీ పరిధిలో గల మల్రెపల్లి మల్లన్న బోనాల జాతరను పురస్కరించుకొని ముందస్తు చర్యల్లో భాగంగా ప్రతాపగిరి సర్పంచ్ ఊర వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి పనులను ముమ్మ రంగా సాగిస్తున్నారు. జనవరి 4వ తేదీ నుండి 5వ తేదీ వరకు సాగనున్న మల్రెపల్లి మల్లన్న బోనాల జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగానే గ్రామపంచాయతీ సిబ్బందితో శానిటేషన్, పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని సర్పంచ్ ఊర వెంకటేశ్వరరావు తెలిపారు. వారి వెంట ప్రతాపగిరి పంచాయతీ కారోబార్ మెండ మల్లేష్, పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## శాంతి భద్రతల పట్ల అప్రమత్తంగా ఉండాలి

చెన్నారావుపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త



శాంతి భద్రతల పట్ల పోలీస్ యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండాలని నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి అన్నారు. చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ ను ఏసీపీ మంగళవారం సందర్శించారు. స్టేషన్ లోని రికార్డులు, రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ ఏడాది జరిగిన నేరాల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మాదిరిగానే పోలీస్ సిబ్బంది ఇలానే పనిచేస్తూ నేరాల నియంత్రణకు కృషి చేయాలన్నారు. వేడుకలు, ఎన్నికల సమయంలో సిబ్బంది ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకూడదన్నారు. పోలీసుల పనితీరుల పట్ల ఏసిపి సంతృప్తి వ్యక్తం చేశారు. నెక్కొండ సిఐ శ్రీనివాస్, స్థానిక ఎస్సై రాజేష్ రెడ్డి, ఏఎస్ఐ లక్ష్మణమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

## కోనాపురంలో పోలీసు కళాజాత ప్రదర్శన

చెన్నారావుపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త



మండలంలోని కోనాపురం గ్రామంలో సోమవారం రాత్రి పోలీసు కళాజాత ప్రదర్శన నిర్వహించారు. వరంగల్ కమిషనర్ ఆదేశాల మేరకు చెన్నారావుపేట పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో పోలీసు కళాబృందం ప్రదర్శన చేపట్టారు. ముఖ్యంగా మూఢనమ్మకాలు, మత్తు పదార్థాలు, బాల్య వివాహాల నిర్మూలన, అత్యవసర సమయాల్లో 100 నంబర్ వినియోగం వంటి అంశాలపై బృందం సభ్యులు చేపట్టిన ప్రదర్శన ఆటపాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నెక్కొండ సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ యువతీ యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. శాంతిభద్రతల శాంతిభద్రతలను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. పోలీసు చట్టాలు ఎంతో కఠినంగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మైదం రాకేష్, ఏఎస్ఐ లక్ష్మణమూర్తి, ఉప సర్పంచ్ మండల నరసింహ రాములు, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితునికి సీఎంఆర్ఎఫ్ చేయుత

మహాదేవపూర్, డిసెంబర్ 30, ప్రభాతవార్త

మండలంలోని పలుగుల గ్రామంలో వడ్లకొండ మోహన్ ఇటీవల అనారోగ్య కారణం చేత సీఎం రిలీఫ్ ఫండ్ కి అప్లై చేయగా రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు రూ.37500 చెక్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. మంగళవారం పలుగుల గ్రామంలో మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పలుగుల సర్పంచ్ గారె విజయ లక్ష్మీ శంకర్, ఉపసర్పంచ్ ఒద్ది చంద్రయ్య, (మాజీ సర్పంచ్) మచ్చ రాజయ్య మాజీ ఉపసర్పంచ్ )వడ్లకొండ సమ్మయ్య, కాంగ్రెస్ యువజన అధ్యక్షులు మంద వినోద్, ఉపాధ్యక్షులు నిట్టూరి శేఖర్, పలుగుల గ్రామ శాఖ అధ్యక్షులు మానేం మహేష్ ఆధ్వర్యంలో చెక్ ను పంపిణీ చేశారు. గ్రామ పెద్దలు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## మెడికవర్ హాస్పిటల్ లో సికిల్ సెల్ వ్యాధికి నిర్వహించిన శస్త్ర చికిత్స విజయవంతం

ప్రభాతవార్త సుబేదారి

:మెడికవర్ హాస్పిటల్ వరంగల్ వైద్యులు సికిల్ సెల్ వ్యాధితో బాధపడుతున్న 16 ఏళ్ల బాలుడిలో ఏర్పడిన అత్యంత అరుదైన మరియు ప్రాణాపాయకరమైన ఆక్యూట్ హెపాటిక్ సీక్వెస్ట్రేషన్ అనే లివర్ సమస్యను విజయవంతంగా నిర్వహించి రోగి ప్రాణాలను కాపాడారు. రోగి ఆసుపత్రికి చేరుకునే సమయానికి తీవ్రమైన జ్వరం, అధిక బలహీనత, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తీవ్రమైన పసుపు (జాండిస్) మరియు కాలేయం ప్లీహాల అసాధారణంగా పెరగడం వంటి తీవ్రమైన లక్షణాలతో అత్యంత సంక్షోభ స్థితిలో ఉన్నాడు. ప్రాథమిక పరీక్షల్లో తీవ్రమైన రక్తహీనత, కాలేయ పనితీరులో లోపం మరియు బహుఅవయవాలపై ఒత్తిడి ఉన్నట్లు గుర్తించారు. సమగ్ర వైద్య పరీక్షలు మరియు వివిధ విభాగాల వైద్యుల సమన్వయంతో చేసిన పరిశీలన అనంతరం, సికిల్ సెల్ వ్యాధిలో అరుదుగా కనిపించే ఆక్యూట్ హెపాటిక్ సీక్వెస్ట్రేషన్ అని నిర్ధారణ చేశారు. ఈ పరిస్థితిలో వంకరగా మారిన ఎర్ర రక్తకణాలు కాలేయంలో చిక్కుకుపోయి, కాలేయం అకస్మాత్తుగా పెద్దదవడం, హిమోగ్లోబిన్ స్థాయి వేగంగా



పడిపోవడం వంటి ప్రాణాపాయ సమస్యలు తలెత్తుతాయి. ఈ అత్యంత క్లిష్టమైన కేసును డా. వెంకటేశ్వర రావు, కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, మెడికవర్ హాస్పిటల్స్ వరంగల్ నేతృత్వంలో, క్రిటికల్ కేర్, హిమటాలజీ మరియు ఇంటర్నల్ మెడిసిన్ విభాగాల వైద్య బృందాల సమిష్టి సహకారంతో సమర్థవంతంగా నిర్వహించారు. సమయోచితమైన చికిత్స, నిరంతర పర్యవేక్షణ మరియు ఆధునిక వైద్య సదుపాయాల ద్వారా రోగి పరిస్థితి క్రమంగా మెరుగుపడి ప్రస్తుతం ఆరోగ్యంగా కోలుకుంటున్నాడు.

## ది గాయత్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ..కలెక్టర్ స్నేహ శబరీష్

ప్రభాతవార్త సుబేదారి:



మంగళవారం రోజు హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో ది గాయత్రి కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క 2026 సంవత్సర క్యాలెండర్ , డైరీ ని హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ గాయత్రి బ్యాంక్ మల్టీ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్ గా అవతరించి 70కి పైగా బ్రాంచ్ లతో తెలుగు రాష్ట్రాల్లో ప్రగతి పథంలో దూసుకెళ్తోంది అన్నారు ఈ కార్యక్రమంలో గాయత్రి బ్యాంక్ వరంగల్ ఏరియా బిజినెస్ మేనేజర్ జాటోత్ కృష్ణ హనుమకొండ బ్రాంచ్ మేనేజర్ సందీప్ తో పాటు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు

## వ్యక్తిపై దాడి చేసిన ఐదుగురి నిందితుల అరెస్టు

డిసెంబర్ 30, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:స్థానిక హనుమకొండ లోని అశోక హోటల్ లో వ్యాలెట్ పార్కింగ్ లో పని చేస్తున్న శ్యామ్ అనే వ్యక్తి ఈనెల 23 వ తారీకు రాత్రి 11 గంటలకి తన డ్యూటీ అయిపోయిన తర్వాత ఇంటికి వెళ్తుండగా రాగన్న దర్వాజా దగ్గర అర్థ రాత్రి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు శ్యామ్ పై దాడి చేయడంతో అతనికి తీవ్ర గాయాలు కాగా అతనిని హాస్పిటల్లో చేర్పించగా అతను సీరియస్ గా ఉన్నాడని డాక్టర్లు చెప్పినారు. వెంటనే శ్యామ్ భార్య మీనా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి 48 గంటల్లో నిందితులను గుర్తించి అరెస్టు చేయడం జరిగిందని హనుమకొండ సి ఐ మచ్చ శివకుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. హత్య ప్రయత్నం కేసులో మంగళవారం వారిని రిమాండ్ కి తరలించడం జరిగింది అని అన్నారు. అరెస్ట్ అయిన నిందితులలో సంపతి రాహుల్,




వర్షిత్, పున్నం చందు, అన్వేష్ రెడ్డి మరియు ప్రణయ్ లు ఉన్నారు అని అన్నారు. అరవింద్ అనే వ్యక్తి పరారిలో ఉన్నాడని సి ఐ తెలిపారు. నిందితులను గుర్తించి అరెస్టు చేసిన ఎస్ఐ కిషోర్ మరియు క్రైమ్ టీం రావుఫ్, తిరువర్ధన్ లను అభినందించారు.

## నేడే వీరభద్రుని హుండీ లెక్కింపు

భీమదేవరపల్లి: డిసెంబర్ 30 (ప్రభాత వార్త)

ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన శ్రీ కొత్తకొండ వీరభద్రస్వామి హుండీ బుధవారం లెక్కింపు చేయనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి పి కిషన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ఉత్సవంతులు పాల్గొనాలని కోరారు.

## నూతర సంవత్సర వేడుకలు సురక్షిత ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

ధర్మసాగర్ డిసెంబర్ 30 (ప్రభాతవార్త )



:నూతన సంవత్సర వేడుకలు సురక్షితంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎవరిని కించపరిచేవిగా ఇబ్బందులకు గురిచేసేవిగా ఉండరాదని ధర్మసాగర్ సిఐ కే శ్రీధర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. రాదారులపై వేడుకల పేరుతో కేక్ కట్చేయడం, యువత మద్యంసేవించి బైక్ పై విన్యాసాలు చేయడం చేయరాదని అలా చేసినవారు పోలీసుల దృష్టికి వస్తే కేసులు నమోదుచేయడం జరుగుత ందని అన్నారు. హోటల్స్, రెస్టారెంట్లలో జరిగే సంబరాలపై పోలీసులు ప్రత్యేక నిఘాఉంచుతారని డ్రగ్స్, ఇతర నిషేదిత పదార్థాలు వాడిన, సరఫరా చేసిన నిర్వహకులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడిపి పట్టుబడితే జరిమానాతో పాటు లైసెన్స్ కూడ రద్దు చేయడం జరుగుతుందని అన్నారు. ర్యాష్ డ్రైవింగ్, అతివేగం, సైలన్సర్ కఠోర శబ్దాలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేయరాదని, అలాగే మహిళల పట్లకూడ అసభ్యకరంగా ప్రవర్తించరాదని అన్నారు. అన్నారు. అత్యవసర సమయంలో పోలీసుల సహాయం కోసం 100 కాల్ చేయాలని సూచించారు.

## వెల్జీపూర్ లోపౌర హక్కుల దినం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త




మండలములోని వెల్జీపూర్ గ్రామములో మంగళవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ నాయిని నవీన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ శశికుమార్, విపివో రమణారెడ్డి, జిపివో రమేష్, వార్డు సభ్యులు శ్రీనివాస్, వేణు, ముత్తవ్వ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచులకు సన్మానం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలో నూతనంగా ఎన్నికైన గాలిపెల్లి గ్రామ సర్పంచ్ బద్ధం శేఖర్ రెడ్డిని మరియు పొత్తూరు గ్రామ సర్పంచ్ భర్త శ్రీనివాస్ నుమంగళవారం పలువురు నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ వైస్ ఎంపీపీ సుధగోని శ్రీనాథ్ గౌడ్, పాక్స్ మాజీ చైర్మన్ గొడుగు తిరుపతి, గ్రంథాలయ మాజీ డైరెక్టర్ మల్లెంకి శ్రీనివాస్, పొత్తూరు మాజీ సర్పంచ్ సిద్ధం శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి ఉన్నారు.

## స్కాలర్‌షిప్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలి

ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



: ప్రి పోస్టమెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తులు పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రి, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తులు, తదితర అంశాలపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జిల్లా అధికారులతో అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ దరఖాస్తులు లక్ష ్యం మేరకు పూర్తి చేయాలని సూచించారు .అర్హులైన విద్యార్థులు అందరూ ప్రి, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తు చేసుకునేలా ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని అన్నారు. స్కాలర్షిప్ నమోదు కోసం ఎవరికైనా కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు లేకుంటే వాటిని వెంటనే సంబంధిత విద్యార్థికి అందించే బాధ్యత సంబంధిత తహసీల్దార్ చూసుకోవాలని స్పష్టం చేశారు. అర్హులైన అందరు విద్యార్థులు పోస్ట్ ,ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ కోసం నమోదు అయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, డీఈఓ వినోద్ కుమార్, డీఎస్సీడీఓ రవీందర్ రెడ్డి, మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ భారతి, ఎల్డీఎం మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు

## బాలల సంరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి

చిన్న పిల్లలతో వెట్టిచాకిరి చెపిస్తే క్రిమినల్ కేసులు తప్పవు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: బాలల సంరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలనీ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు మర్రిపెల్లి చందన అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి గితే కలసి రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు మర్రిపెల్లి చందన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంపై వివిధ శాఖలతో సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు మాట్లాడుతూ జిల్లాలో జనవరి 1 వతేది నుండి 31వ తేదీ వరకు ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన లక్ష ్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు మర్రిపెల్లి చందన అన్నారు . చిన్న పిల్లలతో వెట్టిచాకిరి చేయించడం, పనులలో పెట్టుకోవడం నేరమని, అలా చేస్తే సంబంధిత యజమానులపై క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరించారు. బాల కార్మిక వ్యవస్థపై ప్రభుత్వం జీరో టాలరెన్స్ విధానంను కఠినంగా అమలు చేస్తున్నదని స్పష్టం చేశారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు కనిపిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ప్రజల సహకారంతోనే బాలల రక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. అదేవిధంగా రానున్న రోజుల్లో మళ్లీ ఈ పిల్లలు బాల కార్మికులుగా మారకుండా వారికి పునరావాస కార్యక్రమాలు చేపట విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాల్సిన బాధ్యత వివిధ శాఖల అధికారులపై వుందని, బాల కార్మిక రహిత సమాజమే మనందరి లక్ష ్యం పనిచేయాలని తెలియజేసారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణకు జిల్లా పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని, బాల కార్మికులపై ఫిర్యాదులు అందిన వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆపరేషన్ స్మైల్ కార్యక్రమానికి అదనపు ఎస్పీ చంద్రయ్య ఆధ్వర్యంలో జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ డివిజన్ లలో ఎస్.ఐ స్థాయి అధికారి వివిధ శాఖల అధికారులతో రెండు టీమ్ లు ఏర్పాటు చేసి జిల్లాలో పిల్లలతో పనిచేసే పలు ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. స్కూల్స్ కు వెళ్లకుండా వివిధ కారణాల వల్ల డ్రాపౌట్ అయిన పిల్లల తల్లి దండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి తిరిగి వారిని పాఠశాలకు పంపే ఏర్పాటు చేసి వారికి కొత్త జీవితాన్ని ఇచ్చేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిడబ్ల్యుఓ లక్ష్మీ ్మరాజాం , సి డబ్ల్యూ సి చైర్పర్సన్ అంజయ్య, ఎస్.ఐ లు, వివిధ శాఖల అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు